# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 28, మే 2023 | 16 పేజీలు


## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి




2లో...

# సర్పంచ్‌ల.. హర్షం



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలకు వివిధ పనులకు సంబంధించి రూ. 1190 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అధికారులతో జరిగిన భేటీలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు నిధుల విడుదల విషయమై చర్చించారు. పెండింగ్ పనుల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సర్పంచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా తీసుకున్న నిర్ణయం తమలో ఉత్సాహాన్ని నింపిందని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. తమకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పెండింగ్ బిల్లుల పరి స్థితి ఏమిటని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు.

- బిల్లులు రాక అవస్థలు పడ్డ సర్పంచ్‌లు
- పెండింగ్ నిధుల విడుదలకు ప్రభుత్వం నిర్ణయం



2లో..




2లో...

## ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నిర్వహించాలి

- ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన విజయాలు ప్రజలకు తెలపాలి
- ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాలి
- ఉత్సవాలను ఎవరు నిర్లక్ష్యం వహించవద్దు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత గత తొమ్మిది సంవత్సరాలుగా సాధించిన ప్రగతిని పల్లెపల్లెన ప్రజలకు వివరిస్తూ ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలలో నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని,అందరూ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రభుత్వం సూచించిన క్యాలెండర్ ప్రకారం పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.

## గంజాయి కట్టడిలో పోలీసుల ఉక్కుపాదం



2లో...

## ఐపిఎల్ బెట్టింగ్స్ బౌండరీలు దాటుతున్నాయా?

- వేలల్లో బెట్టింగ్‌లతో యువకులు మునుగుతున్నారా..
- తతంగం అంతా ఫోన్లో, ఆన్‌లైన్‌లోనేనటా..

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ట్వంటీ ట్వంటీ క్రికెట్‌లో భాగంగా ఐపిఎల్ ప్రపంచ వ్యాప్తంగా మోస్ట్ ఎంటర్టైనటర్‌గా మారింది. దీనికి తోడు యువత ఐపిఎల్ మ్యాచ్‌ల పట్ల ఆకర్షితులై బెట్టింగ్‌లు కాస్తుండటం పరిపాటిగా మారిందా అంటే.. మండలంలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌లు జోరందుకున్నాయనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.



2లో..

# ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

జూన్ 2న పథకావిష్కరణ,దశాబ్ది ఉత్సవ సందేశంతో ఉత్సవాలు ప్రారంభమై జూన్ 22 అమరవీరుల సంస్మరణ సభ,అమరవీరుల స్తూపం ఆవిష్కరణతో ముగుస్తున్నట్లు తెలిపారు.20 రోజుల పాటు ఊరూరా పండుగ వాతావరణంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని,తెలంగాణ ప్రగతిని ప్రతి ఒక్కరికి తెలిసేలా వెలుగెత్తి చాటాలన్నారు.రాష్ట్రం రాక ముందు,వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని మరొక్కసారి గుర్తుచేస్తూ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని చెప్పారు.రైతు వేదికల వద్ద ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు రైతులతో కలిసి భోజనం చేయాలని అన్నారు.రాష్ట్రం ఏర్పాటు లాగే జగిత్యాల జిల్లా ఏర్పాటు అనేది ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని,అదే విధంగా నూతన మండలాలు,నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుతో ప్రజలకు పాలన మరింత దగ్గరైందని అన్నారు.కొత్త జిల్లాగా ఏర్పాటు అయిన జగిత్యాల జిల్లా కేంద్రంలో సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యా కోసం జరుగుతున్న కృషిని,మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో వచ్చిన మార్పును నాడు-నేడు ఫోటోలతో ప్రదర్శించాలని పేర్కొన్నారు.కామారెడ్డికి మెడికల్ కాలేజ్,బాన్సువాడలో నర్సింగ్ కళాశాల,వివిధ చోట్ల వచ్చిన ప్రభుత్వ డిగ్రీ,ఇతర కళాశాలలు,గురుకుల,సంక్షేమ ఇతర పాఠశాలల వివరాలు తెలియజేయాలన్నారు.పల్లెప్రగతి,పట్టణ ప్రగతితో జాతీయ స్థాయి అవార్డులు సాధించి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మిషన్ కాకతీయ పథకం ద్వారా సాగునీటి చెరువుల పునరుద్ధరణ,గ్రామాల్లో చెక్ డ్యాములు,ఊట చెరువుల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు.రాష్ట్రం వస్తే చీకటి అవుతుందని చెప్పిన చోట నేడు విద్యుత్ వెలుగులు చిమ్ముతూ 9 ఏళ్లలో సాధించిన ప్రగతిని గర్వంగా చాటుకుంటూ ప్రజలతో మమేకం అవుతూ ప్రచారం చేయాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని,ఒక్కో గ్రామానికి అందుతున్న రైతుబంధు,రైతుబీమా,వివిధ రకాల పెన్షన్లు,షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి,చెరువుల్లో వదిలిన చేపపిల్లలు,గొర్రెల పంపిణీ అన్ని రకాల వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి కింద మంజూరైన పనుల వివరాలతో పాటు అన్ని రకాల అభివృద్ధి నిధుల వివరాలు తెలిసేలా ప్రచారం చేయాలన్నారు.ఆధునికతతో ఉపాధి కోల్పోయిన కులవృత్తుల వారికి అండగా నిలవాలని ప్రభుత్వం నిర్ణయించి ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నిర్ణయించారని తెలియజేశారు.ఈ మేరకు పారదర్శకంగా లబ్దిదారులకు ఎంపిక చేసి దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అందజేయాలని సూచించారు.4,480 మంది రైతులకు 12,969 ఎకరాలు పోడు పట్టాలు గిరిజనులకు ఇవ్వనున్నట్లు తెలిపారు.అర్హత గల వారికి ఇంటి స్థలాల పట్టాలు అందజేయాలని తెలిపారు.జూన్ 19న జరిగే తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎమ్మెల్యేలు డా.సంజయ్‌కుమార్, సుంకె రవిశంకర్,ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత, మంద మకరంద్,గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,ఆర్డీవోలు జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు ఎమ్మార్వోలు జిల్లా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఎంపిపి, జెడ్పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# గంజాయి కట్టడిలో పోలీసుల ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి..

**- గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు**
**- గంజాయి సరఫరా చేసిన, విక్రయాలు చేసిన, సేవించిన కేసులు నమోదు**
**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో/మెట్‌పల్లి, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో గంజాయి సరఫరా చేసిన విక్రయాలు చేసిన వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. గంజాయి అమ్ముతున్న వ్యక్తులను పట్టుకొని వారి నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్న ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్,ఎఎస్సై ప్రకాష్‌లను ఎస్పీ క్యాంపు కార్యాలయంలో శనివారం అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో,గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందన్నారు.వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను,కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో,కళాశాలలో గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.నిర్మల్ జిల్లాకు చెందిన శ్రీకాంత్,అజయ్ అనే వ్యక్తులు గంజాయిని ద్విచక్ర వాహనంపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో వేములకుర్తి గ్రామానికి గంజాయిని అమ్మడానికి వస్తుండగా అక్కడే ఉన్న ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్,ఎఎస్సై ప్రకాష్ అనుమానం వచ్చి వారిని తనిఖీ చేయగా 368 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పీ రత్నాపురం ప్రకాష్,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించారు. గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్. రిజర్వేషన్స్ పుణ్యమా అవకాశం వచ్చిందని ఎన్నికల్లో పోటీ చేశారు. సర్పంచ్‌గా గెలిచి ప్రజాసేవ చేయాలని అనుకున్నారు. దేశాభివృద్ధికి పల్లె సీమలే పట్టుగొమ్మలు. పల్లె సీమలను అభివృద్ధి బాటలో నిలిపి అందరి ఆదరాభిమానాలను ప్రశంసలను పొందాలనుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అధికారం అందరికీ రాదు. ఈ నేపథ్యంలో ప్రజా సేవ చేయడంలో ఉన్న ఆనందం అంతా ఇంతా కాదు. ప్రజలు ఎన్నో ఆశలతో నమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదనే ఉద్దేశ్యంతో నిధులు వచ్చినా రాకపోయినా గ్రామాల్లో పనులు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. అధికారుల నుండి మాట రాకుండా ప్రజల విశ్వాసం కోల్పోకుండా ముందుగా పెట్టుబడి పెట్టి అయినా పనులు చేపట్టారు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు. 2019, ఫిబ్రవరిలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌లుగా గెలుపొందిన తరువాత రెండు సంవత్సరాల పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టారు. ఆ తరువాత బిల్లులు రాక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వం కూడా గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు శ్రీకారం చుట్టి నిధులు విడుదల చేసింది. శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లు, పాఠశాల భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను పూర్తి_గావించేందుకు సర్పంచ్‌లు ఎంతగానో కృషి చేశారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేపట్టిన పరిస్థితులు కూడా ఉన్నాయి. గత సంవత్సరన్నర కాలంగా బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరగడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడం, ట్రెజరీల్లో ఫ్రీజింగ్‌లు పెట్టడం తదితర సమస్యలు సర్పంచ్‌లను వెంటాడాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే అధికారులు నోటీసులు ఇవ్వడం, పనులు పూర్తి చేస్తే బిల్లులు రాకపోవడం లాంటి పరిస్థితులు సర్పంచ్‌లను కుంగదీశాయి. గ్రామాల్లో వీధిలైట్లు కూడా వేయలేని పరిస్థితి. జనాభాకనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లు లేక గ్రామాల్లో పారిశుద్ధ్య ఇతర పనులు నత్తనడకన సాగడం తదితర ఇబ్బందులు సర్పంచ్‌లను అయోమయానికి గురి చేశాయి. ఈ నేపథ్యంలో గ్రామపంచాయితీలకు వివిధ పనులకు సంబంధించి రూ. 1190 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు అధికారులతో జరిగిన భేటీలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులు నిధుల విడుదల విషయమై చర్చించారు. పెండింగ్ పనుల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సర్పంచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా తీసుకున్న నిర్ణయం తమలో ఉత్సాహాన్ని నింపిందని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. తమకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏమిటని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు. ఈ క్రమంలో పెండింగ్ పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.1190 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. లాభాలు రాకపోయినా చేసిన పనులకు బిల్లులు వస్తే చాలు అనే అభిప్రాయంతో సర్పంచ్‌లు ఉన్నారు. పెండింగ్ నిధులు విడుదల చేసేసరికి తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపుకు సరిపోతాయంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిర్ణయం సర్పంచ్‌లను పెద్ద అఘాతం నుండి బయట పడవేసినంత పని అయిందని చెప్పక తప్పదు. వెంటనే బిల్లులను ట్రెజరీల ద్వారా పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**





**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఘనంగా నిర్వహించాలని జిఎం ఎ.మనోహర్ అధికారులకు సూచించారు. శనివారం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం ఎ.మనోహర్ ముఖ్య అధికారులతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై శనివారం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా 2 జూన్ నుంచి 22 జూన్ వరకు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, ఇందులో భాగంగా కార్యక్రమాన్ని రీ షెడ్యూల్ చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 5నాడు ప్రధాన వేడుకలు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఏర్పాట్లు ఘనంగా ఉండాలని, వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఎంవిటిసి మేనేజర్ జె.రంగారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి రమణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఇఇ వర్క్ షాప్ రాంరెడ్డి, ఇఇ సివిల్ ప్రతాప్ గిరి రాజు, రెన్యూ డిప్యూటీ మేనేజరన్ భాస్కర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## ఐపిఎల్ బెట్టింగ్స్ బౌండరీలు దాటుతున్నాయా?

మొదటి పేజీ తరువాయి..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ఈ వ్యవహారాన్ని గుట్టుగా నిర్వహిస్తూ బెట్టింగ్‌లు బౌండరీలు దాటిస్తున్నట్లు బోగట్టా. మండల కేంద్రంలోని కొన్ని రహస్య ప్రాంతాలను అడ్డాలుగా మలుచుకొని కొందరు బెట్టింగ్ రాయుళ్ళ బెట్టింగ్‌లు కాస్తున్నారని, వేల రూపాయలు బెట్టింగ్ రాయుళ్ల చేతులు మారుతున్నాయనే గుస గుసలు వినబడుతున్నాయి. క్రికెట్ మాయలో పడ్డ కొందరు బెట్టింగ్ కడుతూ డబ్బులు వృథా చేస్తూ కాలక్షేపం చేస్తుండగా, మరికొందరు అప్పులు చేసి సైతం బెట్టింగ్‌లు కాస్తుండటం పరిపాటిగా మారిందని క్రికెట్ ప్రేమికులు ముచ్చటిస్తున్నారు. ఓవర్ ఓవర్‌కు, బంతి బంతికి బెట్టింగ్‌లు కాస్తూ యువకులు ఐపిఎల్ మ్యాచ్‌లకు ప్రాధాన్యమిస్తున్నట్లు సమాచారం. మండలంలో కొందరు బడా బాబుల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం నడుస్తుందని మండలంలో పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఇటీవల ఆన్‌లైన్ బిజినెస్‌లో లక్షలు నష్టపోయి క్రాంతి కుమార్ అనే యువకుడు ఆత్మహత్యకు యత్నించగా, పోలీసులు అతనిని కాపాడి పునర్జన్మనిచ్చారు. ఐపిఎల్ ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో పడి యువత బలికాకుండా ఫైనల్ మ్యాచ్ జరుగబోతున్న వేళ అధికారులు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



# తరుగు పేరుతో మోసం చేస్తున్న యంత్రాంగం

-- పట్టించుకుని ఎమ్మెల్యే

-- స్థానిక ఎమ్మెల్యే రైతులను నట్టేట ముంచుతున్నారు

-- మాజీ ఎమ్మెల్యే విజయ రమణరావు



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి అధ్యక్షులు చింతకుంట విజయ రమణరావు సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను తెలుసుకుని, డిఎస్ఓ తో ఫోన్ కాల్ లో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ.... వడ్ల కొనుగోలు విషయంలో అధిక మొత్తంలో కోత విధిస్తున్న యంత్రాంగం, ట్రక్ షిట్ విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి రైతులను నట్టింటా ముంచుతునాన్నరని వారన్నారు. ఓదెల మండలంలోని పోత్కపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించి తరుగు పేరిట ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారని, అయిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. అలాగే రైతులు కష్టపడి వరి ధాన్యం పండిస్తే ధాన్యం అమ్మకం విషయంలో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, తరుగు పేరిట క్వింటాల్ కి 8 కిలోల నుండి 12 కిలోల వరకు తరుగు పెడుతున్నారని తెలిపారు. ఈ సీజన్లో అకాల వర్షాలకు పెట్టుబడి ఎక్కువైందని దిగుబడి తగ్గిందని రైతులు దిగులు చెందుతుంటే ఈ ప్రభుత్వం తరుగు పేరిట మోసం చేస్తున్నారని, ఎమ్మెల్యే మోసం చేయడంలో మొదటి స్థానంలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పుడు రైతుల ధాన్యం 9 నుండి 10 శాతం తేమ వస్తుందని దీని వల్ల రైతులు నష్టపోతున్నారని అని డిఎస్ఓ కి ఫోన్ కాల్లో మాట్లాడి వడ్ల కొనుగోలు చేయాలని హెచ్చరించారు. ట్రక్ షీట్స్ ఇవ్వకుండా రైతులను మభ్యపెడుతూ మోసం చేస్తున్న ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే ప్రతి గింజ తరుగు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు సంక్షేమం కోసం మీ విజ్జన్న, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూప్ నారాయణ పేట సర్పంచ్ అంకం రమేష్, జీలకుంట ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, అంబాల కొమురయ్య, అల్లా సుమన్ రెడ్డి, రెడ్డి రజనీకాంత్, నిర్ల శ్రీనివాస్, అక్కెం రమేష్, బొంగోని శ్రీనివాస్, గోషిక రాజేష్, సాగర్, సమ్మిరెడ్డి, రాజు, గట్టు యాదవ్, ఐలయ్య యాదవ్, గొడుగు ఐలయ్య యాదవ్, రాము, అరెల్లి కుమార్, రవి, స్వామి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పందుల పెంపకం దారులకు ఎకరం భూమి కేటాయింపు

-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పందుల పెంపకం దారులకు ఒక ఎకరం భూమి కేటాయించినట్లు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. జమ్మికుంట పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు పట్టణంలో పందుల పెంపకం వల్ల గృహ వాసులు వాహనదారులు ఇబ్బందులు ఏర్పడుతున్నారని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి కౌన్సిలర్ల తీర్మానం మేరకు పందుల పెంపకందారుల జీవనోపాధి కోసం ప్రత్యేకంగా మున్సిపల్ పరిధిలో ఒక ఎకరం భూమిని కేటాయించి అందుకు గాను 15 లక్షల రూపాయలతో బోర్ ప్రహరీ గోడ షెడ్ నిర్మాణం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి శనివారం బోర్ కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు పాతకాల రమేష్, పొనగంటి మల్లయ్య, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పథకాలని గడప గడపకి తీసుకెళ్ళాలి

-- జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు



మల్యాల, ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రతి ఇంటి గడప గడపకు చేరే విధంగా కార్యకర్తలు పాటుపడాలని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు కోరారు. మల్యాల మండల కేంద్రంలో జరిగిన బిజెపి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి, బడుగు, బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన భేటి పడావో, భేటి బచావో, ఉచిత రేషన్ బియ్యం, రైతు సమ్మాన్ నిధి, అటల్ జీ పెన్షన్ యోజన, అయుష్మాన్ భారత్, పిఎం ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలు ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రైతులకు అకాల వర్షాల వల్ల తీవ్రంగా పంట నష్టం జరిగిందని, రైతుకి ఎకరానికి 10 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని వర్గాలను మభ్యపెడుతూ సిఎం కేసీఆర్ మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ అనేకమైన హామీలను కురిపిస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దళిత బంధు, నిరుద్యోగ భృతి, 57 సంవత్సరాల వారికి పెన్షన్, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేయకుండా అడ్డగోలు వాగ్దానాలతో ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ఇందుకు ప్రతి కార్యకర్త శ్రమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు శ్రవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేశం, అనిల్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకట స్వామి, కార్యదర్శి రాచర్ల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు రెడ్డి, ఎంపిటిసిలు రాచర్ల రమేష్, ముదిగంటి వనిత, నాయకులు జనగాం రాములు, మౌనిక, ఓబులాపూర్ గంగాధర్, సామా మహిపాల్ రెడ్డి, సందీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు, టిఆర్ఎస్ కార్యకర్త కొండ శేఖర్ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పరామర్శించారు. అదే విధంగా నూకపల్లి గ్రామంలో రాయిల్ల గంగాధర్ అనే యువ రైతు మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, పోతారం సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెహానా సుల్తానా రియాజ్, నాయకులు మారంపల్లి నారాయణ, ఖ్యాతం భూపతి రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మల్యాల లో ఘనంగా మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మాతా రమాబాయి అంబేద్కర్ 88వ వర్ధంతిని అంబేద్కర్ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా రమాభాయి అంబేద్కర్ చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మారంపల్లి లక్ష్మణ్, మల్యాల సతీష్ కుమార్, ముప్పారపు రవీందర్, దొనకొండ కాంతయ్య, మల్యాల నారాయణ, సైదల అంజయ్య, కొత్తూరి చంద్రయ్య, శ్రీరాముల లక్ష్మణ్, బెజ్జంకి రాజశేఖర్, బోనగిరి గంగయ్య, గుడిసె రాజయ్య, న్యాయవాది మొనుగూరి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### లైట్ మోటార్ వెహికిల్స్ సేఫ్ మూమ్మెంట్‌పై అవేర్నెస్ వీక్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిడికె 2, 2ఎ అండ్ 5 సైట్ ఆఫీస్‌లో లైట్ మోటార్ వెహికిల్స్ సేఫ్ మూమ్మెంట్‌పై అవేర్నెస్ వీక్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్. సాంబయ్య హాజరై తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎస్వి. రామమూర్తి, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గండ్ర దామోదర్ రావు, డిజిఎం డి.రామస్వామి, కాలరీ మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, డివైఎస్ఇ ఆర్.మహేష్, పిట్ సెక్రటరీ నెరెళ్ల సదయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ ముహమ్మద్ ఫెరోజ్ ఖాన్ తదితరులున్నారు.

### చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ ను కలిసిన మల్యాల ఎస్ఐ అశోక్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన తీగల అశోక్ శనివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేయాలని అన్నారు.

# ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, నవ భారత నిర్మాత, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను స్థానిక జువ్వాడి భవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల సూచనలతో కార్యక్రమం చేపట్టి, ప్రసంగించారు. నెహ్రూ భారత ప్రణాళిక సంఘాన్ని నెలకొల్పి 1951లో మొదటి పంచవర్ష ప్రణాళికను రచించి అందులో పారిశ్రామిక, వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులను పొందుపరివారని వ్యాపార, ఆదాయ పన్ను పెరుగుదలతో, నెహ్రూ ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో కీలక పరిశ్రమలైన మైనింగ్, విద్యుత్, భారీ పరిశ్రమలు, పౌర సేలతో ప్రైవేట్ రంగాన్ని అదుపులో వుంచే



మిశ్రమ ఆర్థిక విధానాన్ని యోధించరన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, దేశవేణి వెంకట్, మొహ్మద్ అలీం, చిలురి విజయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ ఆధ్వర్యంలో...

పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్, టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ డిపార్మెంట్ ప్రధాన కార్యదర్శి అక్బర్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజియొద్దీన్, అల్లగట్ల గంగాధర్, రహీం, ఫక్రోద్దీన్, రఘు, నరేష్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనికోరుతూ స్థానిక అల్లమయ్యగుట్ట ప్రాంతంలోని సర్వే నెంబర్ 443, 444, 445లలో ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని అర్హులూన పేదవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సీయం కేసీఆర్ ప్రభుత్వ భూములను సర్వే చేసి పేదలకు పట్టాలు ఇవ్వాలని కేబినెట్లో నిర్ణయిస్తూ అధికారులకు సూచించారన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నుండి ర్యాలీగా వచ్చి అట్టి స్థలాన్ని చదును చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు ఎన్నం రాధ, రామిల్ల రాంబాబు, సాంబారి మహేష్, చాంద్‌పాషా, పోశెట్టి, మనోహర్, వంశీకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ఆత్మగౌరవ భవనం భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :

పద్మశాలి ఆత్మగౌరవ భవనం భూమి పూజ కార్యక్రమంలో మంత్రి కన్నీరు హరీష్‌రావు, గంగుల కమలాకర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ ఎల్ రమణాలతో కలిసి పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కోకాపేటలో సుమారు 150 కోట్ల విలువైన రెండున్నర ఎకరాల స్థలంలో ఐదు కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, చేనేత జౌళిశాఖ మంత్రి కేటీఆర్‌కి పద్మశాలి కులస్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని అన్నారు. అలాగే నేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు



తీసుకొచ్చారని అందులో భాగంగా రైతు భీమా లాగానే నేతన్న భీమా పథకం నూలు,రంగులపై సబ్సిడీ మరమగ్గాల ఆధునీకరణ పథకం నేత కార్మికులకు ఉపాధి కల్పించడానికి నేత కార్మికులచే బతుకమ్మ ప్రతిఏటా కోటి 20 లక్షల బతుకమ్మ చీరలు తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్, పవర్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్,అఖిల భారత పద్మశాలి సంఘం అధ్య క్షులు కందగట్ల స్వామి, పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి సంఘ నాయకులు ఐల రమేష్,సాయిరి మహేందర్, చీకట్ల మొండయ్య, వలస నీలయ్య, ఆడెపు సుధాకర్, బత్తుల రమేష్, కోమటిపల్లి సదానందం, గుండ మురళి, చిప్ప భాస్కర్, దేవసాని లక్ష్మీపతి, మెరుగు రమేష్, చిప్ప శ్రీకాంత్, తదితరులు, రాష్ట్ర నలుమూలల నుంచి పద్మశాలి కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ఫలితాల్లో రాష్ట్ర, నియోజకవర్గ స్థాయి ర్యాంకులు

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పాలిసెట్ ఎంట్రెన్స్‌లో కోచింగ్ పొంది రాష్ట్ర, కోరుట్ల నియోజకవర్గ స్థాయి ర్యాంకులను కోరుట్ల విద్యార్థులు సాధించారు. పట్టణానికి చెందిన గుంటుక జాహ్నవి 614తో మొదటి ర్యాంకు, రాష్ట్ర స్థాయి మాసబ్ ట్యాంక్‌క్యాంపస్‌లో 15సీట్లు సాధించిన లిఖిత 2287, అమూల్య 2808, బొద్దుల హంసిక 4351ర్యాంకులు సాధించారు. కాగా వీరిని కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు మ్యాడం గోపి, సునంద, పోతుగంటి దేవేందర్, అధ్యాపకులు రామోజి ప్రవీణ్, ఆర్మూర్ మహేష్, బాస నరేష్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



# మురుగు దుర్గంధానికి తట్టుకోలేకపోతున్నామని ముక్కు మూసుకొని నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రమైన కల్యాణ్ నగర్, ఎఫ్‌సిఐ రోడ్డు వద్ద సెంట్రల్ లైన్ లీకై మురుగు నీరు రోడ్లపైకి చేరుకొని దుర్గంధాన్ని తట్టుకోలేకపోతున్నామని రామగుండం కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, గణ్ముక్కుల తిరుపతులు అక్కడి వ్యాపారస్తులతో కలిసి శనివారం ముక్కు మూసుకొని నిరసన తెలిపారు. గత 6 నెలల నుంచి ఈ సమస్య ఎదురవు తుందని, దీనిపై మేయర్, కమీషనర్‌కు, అధికారులకు వివరించామని, అయినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఇక్కడ కొనుగోళ్ల కోసం వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్రమంలో రావడం మానుకుంటున్నారని, దీంతో వ్యాపారాలు దెబ్బ తింటున్నాయని అన్నారు. ఇప్పటికైనా లీకేజీని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యాపారులు చొక్కారపు వెంకటేశ్వర్లు, దోతి స్వయ్య, అప్పల విలాస్, నగునూరి సత్యప్రసాద్, గద్దం సత్యనారాయణ, ఈశ్వర్ ప్రెస్ వెంకన్న, రావికంటి తిరుపతి, తణుకు సంపత్, పాత ప్రకాష్, ప్రవీణ్, దొంత సత్యనారాయణ, చిట్టిమల్ల కిషోర్, ముత్యాల రమేష్, గంధం మహేందర్ తదితరులున్నారు.

# తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. దశాబ్ది వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై శనివారం ఆయన అధికారులతో జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్షించారు. దశాబ్ది వేడుకల ఏర్పాట్లకు సంబంధించి ఈ సందర్భంగా ఆయన తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏజంట్ 11 గ్రూప్ చిలుక శ్రీనివాస్, డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, డిజిఎంలు మదన్ మోహన్, ప్రభాకర్ వెంకట రమణ, అభిలాష్, శ్రీధర్, బాలసుబ్రహ్మణ్య, వసంత్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పీవో బంగారు సారంగపాణి తదితరులున్నారు.

## లాలపల్లి గ్రామానికి కరువైన బస్సు సౌకర్యం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామం గత కొద్దిరోజులుగా బస సౌకర్యం లేకుండా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక వెలుగు వెలిగిన లాలపల్లి-కరీంనగర్ బస్సును రద్దు చేసి జూలపల్లి బస్సు ని వయ లాలపల్లి మీదుగా నడిపిస్తుండగా ఎప్పుడు ఏవో కారణాలు చెప్పుతూ బస్సుని రద్దు చేస్తుంటారు. కావున కరీం నగర్ 2 డిపో మేనేజర్ వెంటనే స్పందించి బస్సుని నడపాలని లాలపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. అందుకే చిరకాల వాంఛ ఐనా పెద్దపల్లి బస్ డిపో త్వరగా ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే ఐనా దాసరి మనోహర్ రెడ్డిని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుర్రం మల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, మల్లయ్య, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఎండపల్లి మండల తాపీ మేస్త్రీ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కార్యవర్గ ఎన్నిక సంఘం లోని తాపీ మేస్త్రీల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల కేంద్రంలో నిర్వహించారు. అధ్యక్షుడుగా మంతెన నర్స య్య, గౌరవ అధ్యక్షుడుగా మడుప సత్యనారాయణ, ఉపాధ్యాక్షులుగా భారత మల్లేషం, ఆరెల్లి శ్రీనివాస్, లింగంపల్లి నర్స య్య, ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి మహేష్, కార్యదర్శులుగా రేగుంట భీమయ్య, ఆరెల్లి అశోక్, ఉప్పుల మదన్, ప్రచార కార్యదర్శులుగా చుంచు అంజయ్య, ధర్మాజీ శంక రయ్య, తరాల్ల చంద్రయ్య, కోశాధికారిగా ఒరుగంటి శంకరయ్య, చొప్పదండి పోషయ్య, ఆరెల్లి శంకరయ్య, సలహాదారుడుగా రెడ్డిమల్ల రాజయ్యలు ఎన్నిక య్యారు. గూడు కట్టెల్లోల్ల గోడు విందాం, హక్కుల సాధనకై పోరు చేద్దాం అనే నినాదాలు చేశారు ఎండపల్లి మండల తాపీ మేస్త్రీ సంఘం పాలక మండలి, సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఆత్మగౌరవ భవన భూమి పూజ కొరకు బయలుదేరిన సంఘం నాయకులు


ఓదెల, ప్రభాత వార్త:



హైదరాబాద్ లో పద్మశాలి ఆత్మగౌరవ భవనం నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు హైదరాబాద్ లో కోకా పేట్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం బాధ్యులు చీకట్ల మొండయ్య, ఆడేపు చంద్రమౌళి, మండల అధ్యక్షులు పర్ష రమేష్, ప్రధాన కార్యదర్శి తాటికొండ రామచందర్, ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, తుమ్మ మధు, క్యాతం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో అధ్యక్షుల ఎన్నిక

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 18వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు ఎన్నికను నిర్వహించారు. 18వ వార్డు కౌన్సిలర్ బొద్దుల అరుణ అధ్యక్షతన ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ పాల్గొనగా 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా కూరపాటి సాయికృష్ణ, ఉపా ధ్యక్షులుగా తుమ్మ సోమశేఖర్, కార్యదర్శిగా బొద్దుల రాజేందర్, సహాయ కార్యదర్శిగా కోడం శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయ కులు కొడూరు రాజయ్య, వల్లాల రమేష్, బుచ్చిరెడ్డి, హరీష్, ఎండి. ఖలీల్, రామ్ కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

**ఆధునిక పరిస్థితుల్లో మెడిటేషన్,యోగ ఆవశ్యకత ఎంతైనా ఉంది.**

**ప్రతి ఒక్కరూ యోగ వ్యాయామం చేయాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ యోగ వ్యాయామం చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దేహదారుడము పెంపొందు తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రామచంద్ర



మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ వారి ఆధ్వర్యంలో



జగిత్యాల రూరల్ మండల పొలాస గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ధ్యాన-యోగ మహోత్సవం ముగింపు కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్‌నెస్ ట్రైనర్, కార్యక్రమం నిర్వాహకులు మంచాల కృష్ణ, కళాశాల అసోసియేట్ డీన్ డా. భారతి నారాయణ్ భట్, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్, ట్రైనర్స్ సుధాకర్ పాల్గొని, మెడిటేషన్, యోగ, బ్లైండ్ ఫుల్‌నెస్ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో మానవ జీవితంలో మెడిటేషన్ యోగ ఒక భాగం కావాలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. గతంలో తనకు వెన్ను సమస్య వచ్చినప్పుడు అందరూ ఆపరేషన్ ఒక్కటే మార్గమని సూచించారని, ఐతేత్న మిత్రులు సూచించిన యోగ ద్వారా కొంత ఉపశమనం పొందానని అన్నారు. విద్యార్థులు మెడిటేషన్, యోగకు కొంత సమయం కేటా యించడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాం తతతో పాటుగా ఏకాగ్రత పొందుతామని



అన్నారు. ఇంకా ఈ ముగింపు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, మాజీ సర్పంచ్ నరేష్, రాయికల్ సింగిల్ విండో చైర్మన్ ఎనుగు మల్లారెడ్డి, డైరెక్టర్ పోచమల్లు, సురేష్, అనిల్, రామిడి జగన్, రవిచంద్, రామ్‌శంకర్, ఉప సర్పంచ్ మహేష్, నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాంచంద్రారెడ్డి బర్త్‌డే వేడుకలు

**ఆశీర్వదించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కాంగ్రెస్ నాయకలు, యువకిషోరం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తనయుడు తాటిపర్తి రాంచంద్రరెడ్డి పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జగిత్యాలలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో రాంచంద్రరెడ్డి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పుట్టినరోజు జరుపు కుంటున్న రాంచంద్రరెడ్డిని ఆశీర్వదించారు. తాటిపర్తి రామన్న భవిష్య త్తులో గొప్ప నేతగా ఎదగాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్, పిసిసి సభ్యులు గిరినాగ భూషణం, తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు, రఘువీర్‌గౌడ్, రాజేష్, విజయ్, తోట నరేష్, అమిత్, ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కొల్పోయిన పిల్లలకు అర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఇటీవల కోరుట్లలో రోడ్డు ప్రమాదంలో తిమ్మాయిపల్లె గ్రామానికి చెందిన



సూర భీమయ్య-ప్రేమలత మృతి చెందగా వారి ముగ్గురు పిల్లలు అర్షవరుణ్(8), అన్వేష్(6), పుజిత్(3)లు అనాథలుగా మారారు. ఇట్టి విషయం తెలుసుకున్న మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన అల్లెపు మహేష్ తన ఫ్రెండ్స్‌ను సాయం కోరగా స్పందించిన ఫ్రెండ్స్ ఇచ్చిన నగదు మొత్తం రూ.10,500లను శనివారం బాధిత కుటుంబ సభ్యులను, పిల్లలను పరామర్శించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు మహేష్ మాట్లాడుతూ భవిష్యత్‌లో పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చాడు. దాతలు స్పందించి పిల్లలకు సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల ప్రజా సంఘాల అధ్యక్షుడు పెద్దిరెడ్డి లక్ష్మణ్, చింతలూరి రాజేష్, ఉయ్యాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

**ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి**

**సామాజిక కార్యకర్త ఉప్పులేటి నరేష్**


గొల్లపల్లి,ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలల్లో ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని సామాజిక కార్యకర్త ఉప్పులేటి నరేష్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం లేక పోవడంతో ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి ఇష్టానుసారంగా లక్షల రూపాయలు ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుండి నిలువునా దోపిడి చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందాలంటే సామాజిక బాధ్యతల్లో రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల పైన విద్యారంగం పట్ల అనుభవం ఉన్న మేధావులు, విద్యార్థి సంఘాలతో, సామాజిక బాధ్యతలు కలిగిన వారి అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వ ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై యాజమాన్యాలపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని నరేష్ పేర్కొన్నారు.

## శ్రీ మల్లిఖార్జున స్వామికి వీల్‌చైర్ అందజేసిన ధర్మకర్త డాక్టర్ సతీష్

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి వీల్ చైర్ ను ఆలయ కమిటి డైరెక్టర్ డాక్టర్ సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ..... ఆలయానికి వికలాంగులు, భక్తులు చాలా మంది వస్తారని వారి సౌకర్యం కొరకు ఆలయ ధర్మకర్త డాక్టర్ సతీష్ వీల్ చైర్ ను ఆలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, చింతం వెంకట స్వామి, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, మహదేవుని భూమన్న తదితరులు పాల్గొన్నారు.


మెటుపల్లి వార్త



# తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా చేసి తహశీల్దార్ కె. రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టపడి పండిస్తే ఆకాల వర్షాలతో కొంత నష్టం జరిగితే మిగిలిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో దాదాపు నెలన్నర రోజులుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయక రైతులు పడిగాపులు కాస్తున్నారని, మరో పక్క క్వింటాల్ కు 5 నుండి 8 కిలోల తరుగు పేరుతో దోపిడి చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు శనిగరపు



రమేష్ ఆరోపించారు. ఇప్పటికైనా రోహిణి కార్తె ప్రారంభమైనందున రైతులు దుక్కులు పోతరం చేసుకోవాలి కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎలాంటి తరుగు కటింగ్ లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల మహేందర్, కొత్త వెంకట్ రెడ్డి, నర్సింహ చారి, ఆది సతీష్, కేసిరెడ్డి సునీత, గొడుగు బిక్షపతి, తూడి రాజేందర్, బోడకుంట సతీష్, సురేష్, శ్రీనివాస్, మల్లయ్య, మధునయ్య, నీర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలకు బయలుదేరి వెళ్లిన జిల్లా క్రీడాకారులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలలో జిల్లా నుంచి పాల్గొనేందుకు క్రీడాకారులు బయలుదేరి వెళ్లారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణం నుంచి 159 మంది క్రీడాకారులు, 23 మంది కోచ్‌లు, లైజన్ అధికారులు మొత్తం 187 మందిచే హైదరాబాద్‌కు బయలుదేరిన బస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి మే 31 వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియం గచ్చిబౌలి, సరూర్ నగర్, జింఖానా గ్రౌండ్, కెవిబిఆర్ యూసుఫ్ గూడా స్టేడియంలలో రాష్ర్టట స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు జరుగనున్నాయని, జిల్లా స్థాయిలో విజేతలైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపినట్లు తెలిపారు. క్రీడాకారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ, రాష్ట్ర స్థాయిలో పోటీలలో కూడా ప్రతిభ కనబరిచి రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వి.తిరుపతి రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులున్నారు.

# ఎమ్మెల్యే కల్వకుంట్లపై అర్థరహిత ఆరోపణలు మానుకోవాలి

## -బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు అరిసె మురళి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుపై అర్థ రహిత ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు అరిసె మురళి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ పూటకో పార్టీ మార్చే కొందరు బిజెపి నాయకులు మా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుఐ అనవసరంగా చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. సుమారు గత నాలుగు పర్యాయలుగా ఎమ్మెల్యేగా స్థానిక ప్రజలకు సేవ చేసు_న్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిజెపి నాయకులు ఇలాంటి చౌకబారు విమ ర్శలకు పాల్ప డుతున్నా రాని ఆరో పించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే ఇక్కడి ప్రజలకు ఎనలేని సేవ



చేస్తున్నారాని గుర్తుకు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగిస్తున్నారాని తెలిపారు. అలాంటి కోరుట్ల ఎమ్మెల్యేపై ఇష్టం వచ్చి నట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చ రించారు. ఎప్పుడు చూసిన మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి నాయకులు ప్రయత్ని స్తున్నా రాని, త్వరలోనే బిజెపికి తగిన గుణపాఠం చెబుతా రాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బిట్లుగు కార్తీక్, బిఆర్ఎస్ నాయకులు మేకల నరేష్, కారం రాజు, బూరం విశ్వాస్,పాల్గొన్నారు.

# ఎల్‌ఓసిలను అందజేసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన మొహమ్మద్ ఇస్మాయిల్‌కు 8లక్షల, రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్‌కు చెందిన గన్ను మాధవికి 2.50 లక్షల, 31వ డివిజన్‌కు చెందిన పారిపల్లి లావణ్యకు 2.50లక్షల, 50వ డివిజన్‌కు చెందిన దేవేందర్‌కు లక్ష రూపాయలు మొత్తం నలుగరికి 14లక్షల రూపాయల విలువజేసే ఎల్‌ఓసిలను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి స్వయంగా వెళ్లి బాధితులకు అందించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రామగుండం నియోజక వర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకు 11 కోట్ల రూపాయల వరకు పేద అనారోగ్య బాధితులకు ఎల్‌ఓసిలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

# 5వ వార్డులో ఆర్ఆర్ఆర్‌పై మున్సిపల్ కమీషనర్ సమావేశం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ లంక గంగాధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ శనివారం ప్రజలతో ఆర్ఆర్ఆర్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈమేరకు పరిసరాల బాగు కోసం తీసుకోవాల్సిన చర్యలతో పాటు చేపట్టాల్సిన బాధ్యతలను సూచించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో రెడ్యూస్ రియూస్ రీసైకిల్‌కు సంబంధించిన సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొడి చెత్తకు సంబంధించిన అన్ని రకాలుగా వినియోగించిన దుస్తులు పాతవి, బట్టలు, దుప్పట్లు పేపర్ పుస్తకాలు ఇట్టి సెంటర్‌కు అప్పగించాలని తెలిపారు. పొడి చెత్తలో సేకరించిన వస్తువులను ప్రజల నుండి సేకరించిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో ఉంచబడునని ఎవరైనా పేదలు అవసరమైన దుప్పట్లు, పుస్తకాలు, బట్టలు తీసుకెళ్ళవచ్చని తెలిపారు. పనికిరాని పాత వస్తువులు ప్రజలు త్రిబుల్ ఆర్ సెంటర్‌కు అప్పగించినచో వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డు అందజేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, సిఒ గంగారాణి, జ్యోతి వార్డు ఆఫీసర్ అనిల్, ఆర్పిలు, ప్రజలు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మి కుంట మున్సిపల్ పరిధీలోని ధర్మారంలో శనివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు బోర్ మోటార్ ను ప్రారంభించారు. ఎండాకాలం దృష్ట్యా మహిళలకు నీటి సమస్య ఉండకూడదని బోర్ మోటార్ అవసరమని స్థానిక కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి, బొంగోని వీరన్న లు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి కి తెలుపగా తక్షణమే స్పందించి మోటార్ ఫిట్ చేపించి శనివారం మోటార్ ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు మారెపల్లి బిక్షపతి, బొంగోని వీరన్న, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూకు ఘన నివాళులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ్యాక్షుడు జెట్టి లింగం నెహ్రూ చిత్రపటానికి శనివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం భారతదేశానికి నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాల కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అందెమారుతి, ఇల్లెందుల రాజు, బోగ వివేకానందు, పూస శ్రీనివాస్, ఖడ్గం రాజు, ప్రవీణ్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు దిశానిర్దేశాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్లాపూర్ ఎంపిడిఒ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ ఆధికారి మెట్‌పల్లి మండలంలోని బూత్ స్థాయి అధికారులకు ఓటర్ల జాబితాలో సవరణలపై శనివారం దిశా నిర్దేశం జారీ చేశారు. ఓటరు జాబితాలో కొత్తగా నమోదు ఏ విధంగా చేయాలో, ఎవరిని తొలగించాలో వంటి విషయాలపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, నయాబ్ తహసీల్దార్ , ఎంపిడిఒ, గిర్దావర్స్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 27 వరకు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 1,2వ వార్డులో డ్రైనేజీలు, రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం పరిశుభ్రం చేయించి వార్డులో పలు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు రోడ్డు డ్రైన్ సమస్యలు ఉన్నాయని తెలుపగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సానుకూలంగా స్పందించి అతి త్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

**- 12 మంది అరెస్ట్...56,810 నగదు, 12 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం దాడులు నిర్వహించారు. బహిరంగంగా డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 56,810 నగదు, 12 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం తంగళపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. గంగుల రాము, వి.వివేక్, ఆర్.నాగరాజు, వి.సతీష్, ఎస్.మల్ల్య, కె.శ్రీనివాస్, రాజు, బూక్య సతీష్, పి.రాములు, ఎస్. వెంకటేష్, నాగరాజు, నక్కుల గంగులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ సులభంగా సంపాదనకు అలవాటు పడి కొంత మంది చెడు వ్యసనాలకు అలవాటుపడి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో నిత్యం టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా గ్యాంబ్లింగ్, బెట్టింగులు, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ ప్రాంతంలో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శ్రీనివాస్, అక్షర్, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.






## కృష్ణవేణిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 2020-21 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థుల గెట్‌టుగెట్ పార్టీని శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. కరోనా సమయంలో పదవతరగతి పూర్తి చేసుకున్న తరువాత ఇంటర్ కోసం వివిధ ప్రాంతాల్లోని కళాశాలలకు వెళ్లిన విద్యార్థులంతా రెండేళ్ల తరువాత పాఠశాలలో ఏర్పాటు చేసిన పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి హాజరై సహచరులను, గురువులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి వారి భవిష్యత్తు చదువుల గురించి చర్చించుకున్నారు. అనంతరం గురువులకు సన్మానం చేశారు. తమ బ్యాచ్ విద్యార్థుల ద్వార భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాఫర్, డైరక్టర్ సుదర్శన్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథనిలో జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

*మంథని - ప్రభాతవార్త*



భారతదేశ మాజీ ప్రధాని దివంగత నాయకుడు జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మొదటి ప్రధానిగా పనిచేసి నెహ్రూ దేశానికి ఎంతో సేవచేశాడని స్వాతంత్ర పోరాటంలో అగ్రబాగాన నిలచిన వ్యక్తి అన్నారు. నెహ్రూ ఆశయసాధనకు అందరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు పేరవేన లింగయ్య, కిషన్, నాగుల రాజయ్య, భండారి ప్రసాద్, ఆజీంఖాన్, శ్రీనివాస్, మార్వాక నిహారిక, ఇందరాపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం లారీలను త్వరితగతిన మిల్లర్లు దిగుమతి చేసుకోవాలి

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్‌మిల్లులకు వచ్చిన లారీలను మిల్లర్లు త్వరితగతిన దిగుమతి చేసుకుని వరిధాన్యం కొనుగోలు ప్రక్రియకు సహకరించాలని పెద్దపల్లి డిఎస్‌వో తోట వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శనివారం మార్కెట్ యార్డును సందర్శించిన అనంతరం వారు జిల్లా రైస్‌మిల్లర్లతో మాట్లాడి దిగుమతి కాకుండ ఉన్న లారీల్లోని ధాన్యాన్ని దిగుమతి అయ్యేలా చూశారు. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వెనువెంటనే ధాన్యం దిగుమతి చేసుకుని రైతులకు సహకరించాలని వారు కోరారు. వీరివెంట సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పూసల సమర శంఖారావాన్ని విజయవంతం చేయండి

*మంథని - ప్రభాతవార్త*



పూసల కులస్థుల సమస్యల సాదనకోసం ఈనెల 28న చేపట్టిన ఛలో కరీంనగర్ పూసల సమర శంఖారావాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుంటుపల్లి సమ్మయ్య కోరారు. పూసల కులాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఎంబిసిలో కేంద్రంలో డిఎన్టీలో కలుపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పూసల శంఖారావానికి ముఖ్యఅథితులుగా రాష్ట్ర బిసిసంక్షేమ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని పూసల సంఘం ప్రధానకార్యదర్శి కావేరి శ్రీనివాస్, చేసు రవి, గురువేశ్, కావేటి రాజేశ్వరి, పద్మ తదితరులు కోరారు.

## విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణ తనిఖీలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలోని విత్తన దుకాణాలను శనివారం పెద్దపల్లి టాస్ఫోర్స్ సిఐ కృష్ణ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్స్ బిల్ బుక్స్ చెక్ చేసి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూషలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**- లారీల ద్వారా ధాన్యాన్ని తరలించేందుకు కష్టపడుతున్న వైనం**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



లారీల కొరతతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పెద్ద మొత్తంలో నిల్వ ఉంది. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ధాన్యాన్ని తరలించేందుకు తంగళపల్లి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్లపైకి వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను, వ్యాన్లను పంపుతూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. లారీల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతల కోసం వచ్చిపోయే లారీలను ఆపుతూ డ్రైవర్లను బ్రతిమిలాడుతూ లారీలను కొనుగోలు సెంటర్లకు పంపుతూ తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, పోలీసుల సహకారంతో కొంతవరకు కొనుగోలు సెంటర్లకు వాహనాలు తరలుతున్నాయి. దీంతో కొంతవరకు రైతులకు బాధలు తప్పుతున్నాయి. కొనుగోలు సెంటర్లు ప్రారంభమైన మొదట్లోనే ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు సరైన ప్రణాళికలు తీసుకుంటే ఇప్పుడు ఇంత ఇబ్బంది ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. రైతుల కోసం సహకారం అందించడానికి రోడ్లపైకి వచ్చి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

## జవర్‌లాల్ నెహ్రు వర్ధంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



బడుగు బలహీన వర్గాల మహిళల మైనార్టిల అభివృద్ధికి కొంస ఎన్నో పథకాలు తీసుకొచ్చి మహానీయుడు జవర్‌లాల్ నేహ్రు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని నేహ్రు పార్క్‌లోని విగ్రహానికి పూలమాలను పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ పండిత్ జవర్ నేహ్రు భారత దేశ మొదటి ప్రధానగా దేశ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు,సంస్కరణలు తీసుకవచ్చిన నాయకుడు అని అన్నారు.వైద్య,విద్య పరంగా ఎన్నో సంస్కరణలు తీసుకచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిష్టపరిచి భారతదేశాన్ని ముందుకు నడిపిన మహానీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు అకునూరి బాల్‌రాజ్, సూర దేవరాజ్, శ్రీరాములు, శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, సతీష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## అతిథి ఉపాధ్యాయుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఉన్న తెలంగాణ గురుకుల విద్యాలయం విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.రాధ తెలిపారు. సంస్కృతం-1, ఆంగ్ల-1, గణితం-3, రసాయనం-1, భౌతిక-1, వృక్ష-1, జంతుశాస్త్రం-1, సామాన్య-1, సాంఘీకశాస్త్రం-1, వ్యాయామ ఉపాధ్యాయురాలు-1 పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోపు పాఠశాలలో స్వయంగా విచ్చేసి దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు కోరారు.

# సిరిసేడులో రైతు వేదికను ప్రారంభించిన ఎమ్మెల్సీ



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో నిర్మించిన రైతు వేదికను, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రభుత్వవిప్ ఎమ్ఎల్సి పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్ఎల్సి వాణీదేవితో కలసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్సి మాట్లాడుతూ కేసిఆర్ రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకు వచ్చారని కొనియాడారు. అలాగే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ గ్రామన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి ఆరోగ్య సేవలను తీసువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండలంలో అత్యంత బలమైన పార్టీగా బీఆర్ఎస్ పార్టీ

**- పార్టీ అత్మీయ సమ్మేళనాలతో ధృడమైన అనుబంధాలు మైత్రి పెంపు**

**- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో విస్‌డమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో శనివారం రోజున ఏర్పాటుచేసిన మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో అత్యంత బలమైన పార్టీగా బీఆర్ఎస్ పార్టీ అవతరించబోతుందని, మండలానికి జీవ కాలువ ద్వారా గోదావరి జలాలను, మిడ్ మానేరు కుడి కాలువ ద్వారా తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని, ఈ కాలువ ద్వారా వ్యవసాయ సాగునీటితో వందలాది ఎకరాల్లో పంటలు సమృద్ధిగా పండుతున్నాయని, గడిచిన పది సంవత్సరాల ముందు, ఇప్పుడు పండుతున్న పంటలు, వేలాది క్వింటాల్ల ధాన్యంతో బాటు, ఆర్థిక భరోసాను కల్పిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఇక అతి కొద్ది రోజుల్లోనే గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా కూడా మన నియోజకవర్గంలో లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీరు అందించటానికి ముమ్మరంగా పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. పచ్చని తెలంగాణను చూసి ఓర్వలేక, ఇక్కడి వనరులు, నిధులు కొల్లగొట్టాలని విపక్షాల కడుపు మంట మన వనరులను కొల్లగొట్టాలని, రాజ్యాధికారం కావాలని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలో ఉంది, అక్కడి నుండి కంట్రోల్ చేస్తూ ఇక్కడి వనరులను దోచుకోవటానికి చూస్తున్నారని వారు అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హాట్రిక్ విజయం సాధిస్తుందని, కులం, మతం పేరిట ప్రతిపక్షాలు చౌకబారు రాజకీయాలు చేస్తున్నాయని, రోజు రోజుకు శృతి మించుతున్న బీజేపీ దుర్మార్గాలను ఎండ గట్టి ఎక్కడి కక్కడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ప్రజలతో మమేకం కావాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం రేకొండ గ్రామం నుండి పార్టీలోకి చేరిన గడ్డం అనిల్, కాల్వల సంతోష్, రామంచ గ్రామ దొబ్బల బాబును పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బొమ్మనపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

**- 12 మంది అరెస్ట్...56,810 నగదు, 12 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం దాడులు నిర్వహించారు. బహిరంగంగా డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 56,810 నగదు, 12 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం తంగళపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. గంగుల రాము, వి.వివేక్, ఆర్.నాగరాజు, వి.సతీష్, ఎస్.మల్ల్య, కె.శ్రీనివాస్, రాజు, బూక్య సతీష్, పి.రాములు, ఎస్.వెంకటేష్, నాగరాజు, నక్కుల గంగులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ సులభంగా సంపాదనకు అలవాటు పడి కొంతమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో నిత్యం టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా గ్యాంబ్లింగ్, బెట్టింగులు, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ ప్రాంతంలో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శ్రీనివాస్, అక్షర్, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి సిఎం కప్ వాలీ బాల్ పోటీలలో మొదటి స్థానం సాధిస్తే 25వేల నజరానా



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయిలో జరిగే సిఎం కప్ వాలీబాల్ పోటీల్లో మొదటి స్థానం సాధిస్తే 25వేల నజరానా అందిస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ జూలపల్లి వాలీబాల్ బృందానికి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జూలపల్లి మండలానికి చెందిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో విజయం సాధించి, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ పోటీలకు వెళ్తున్న సందర్భంగాక్రీడాకారులకు దుస్తులను అందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధిస్తే నజరానాతోపాటు రాష్ట్రంలో జూలపల్లి మండలానికి చెందిన జట్టుకు మంచి గుర్తింపు లభిస్తుందని మరోసారి పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో క్రీడదాకారులు బొమ్మ సతీష్, కోడూరి రాజశేఖర్, చేపూరి మహేష్, టెక్కం శృనిక్, ఆవుల రాజు, కొమ్మ సతీష్, గీస కేతన్ తదితరులున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- సురభి నవీన్‌కుమార్**



**కోరుట్ల, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ సంబంధిత కార్యక్రమాలపై సన్నాహక సమావేశం స్థానిక కావేరీ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 9సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం మనందరికీ గర్వకారమణమన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జన్ సంపర్క్ అభియాన్ కింద ప్రతి ఒక్క కార్యకర్తల 20మందిని కలిసి పేద ప్రజల కొరకు మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరి వద్దకు చేరుకునే విధంగా పని చేయాలన్నారు. జిల్లాలు, మండలాలు, శక్తి కేంద్రాలు, పోలింగ్ బూత్‌లలో ఈ నెల 30నుండి జూన్ 30వరకు చేపట్టే కార్యచరణను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మొలుమూరి రాజమురళి, కౌన్సిలర్ మాడవేని నరేష్, యూసుఫ్‌నగర్ సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారాంగౌడ్, సీనియర్ నాయకులు దాసరిరాజశేఖర్, తిరుమలవాసు, బండారి వెంకటి, మ్యాదరి రాజేష్, సోరుపాక రమేష్, కలాల సాయిచందు, బీజేవైయం జిల్లాకార్యదర్శి సాడిగె మహేష్, ఉపాధ్యక్షులు గందె నవీన్, కంటం ఉదయ్, నారాయణరెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, గుద్దేటి రాజేందర్, తోట రాజేశం, రాజ్‌కుమార్, రాజేందర్, ఇట్యాల నవీన్, అక్మాల్, నాగరాజు, చాంద్‌పాషా, అశోక్, గంగాధర్, వినయ్, సాయి, శ్రీనివాస్, శ్రవణ్, అంజి, ప్రకాశ్, కళాధర్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కరీనంగర్ విజయవంతం చేయాలి

**కోరుట్లటౌన్, ప్రభాతవార్త** అంతర్జాతీయ వీధి వ్యాపారుల దినోత్సవం సందర్భంగా నేడు తలపెట్టిన ఛలో కరీంనగర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిరువ్యాపారుల అధ్యక్షుడు షాహెద్ మహ్మద్ షేక్ అన్నారు. పట్టణంలోని గడి మార్కెట్ వద్ద చిరువ్యాపారుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం కరీంనగర్‌లోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించబడుతుందని, చిరువ్యాపారులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలక్క, హన్మక్క, జువేద్, షకీల్,ముజీబ్, అమేర్, షహద్, సత్తమ్మ, సమద్, ఖలీం తదతరులు పాల్గొన్నారు.



# రైతు వేదికల ఏర్పాటు తెలంగాణ ప్రభుత్వం ఘనత

**- రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**- రైతు వ్యతిరేక ప్రభుత్వం కేంద్రం - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** రైతుల అభ్యున్నతి కోసం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలను ఏర్పాటు చేసిందని దేశంలో ఎక్కడ లేని విధంగా ఈ వేదికలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని 6వ వార్డులో, మండల పరిధిలోని ఆర్నకొండ, వెదురుగట్ట, గుమ్లాపూర్, రుక్మాపూర్ తదితర గ్రామాలలో రైతు వేదికలను ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని గత పాలకులు దండుగా అని అన్నారని నేడు అదే వ్యవసాయ రంగం కళకళలాడుతుందని అన్నారు. రైతుబీమా, రైతుబంధు పథకాలు రైతుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టారని మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మిషన్ భగీరథ పథకంతో మంచినీటి సౌకర్యాన్ని అన్ని గ్రామాలకు అందించామని అన్నారు. మిషన్ కాకతీయ పథకంద్వారా చెరువుల్లో పూడిక తీయడంతో నేడు ఆ చెరువులు జలకళ సంతరించుకుని కళాకళాలాడుతున్నాయని అన్నారు. చొప్పదండి లోని రైతు వేదిక నిర్మాణం కోసం మాజీ శాసన సభ్యులు గుర్రం లక్ష్మారెడ్డి, గుర్రం లింగారెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డి, స్మారకార్థం వారి వారసులు భూదానం చేయడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ జిల్లా కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు ఆద్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సర్పంచ్‌లు తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మెన్‌లు వెల్మమల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, మచ్చ రమేష్, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి, ఏడిఏ రామరావు, మండల వ్యవసాయ అదికారి వంశీకృష్ణ, ఎఇఒ రమ్యాజ్యోత్స్న, నాయకులు నలుమాచు రామకృష్ణ, దండెక్రిష్ణ, మహేశుని మల్లేశం, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ మాడూరి శ్రీనివాస్, ఖాజు, కొత్తూరి నరేష్, గుడిపాటి వెంకటరమణారెడ్డి, కొత్తూరి మహేష్, గొల్లగట్టయ్య, గన్ను శ్రీనివాస్ రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో బలగం సినిమా... సీన్ రిపీట్

**- పక్షికి ఆహార పదార్థాలతో పాటు పేక ముక్కల సమర్పణ**



**జమ్మికుంట, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతంలోని గ్రామాలు ఆచారాలకు, అలవాట్లకు, సంస్కృతి సాంప్రదాయాలకు నాటి నుండి నేటి వరకు ఈ సమాజానికి నిలువెత్తు దర్పణం. అలాంటి సినిమానే ఇటీవల కుటుంబాలలో ఉండే అవగాహన లోపాన్ని ప్రతిబింబిస్తూ (మూలుగూ బొక్క) తెచ్చిన తంట రెండున్నర గంటల సినిమా తీసారు. అంతకుమించిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో బలగం సినిమా సీన్ రిపీట్ అయింది. ఆబాది జమ్మికుంటకు చెందిన పూదరి వెంకట్రాజం (95) వృద్ధాప్యం వల్ల ఆరు రోజుల క్రితం చనిపోయారు. వెంకట్రాజం గీతా పారిశ్రామిక (గౌడ కులస్తుల) సంఘానికి 50 సంవత్సరాలు పెద్దమనిషిగా సేవలందించాడు. చుట్టుపక్కల ప్రాంతాలకు మంచి పెద్దమనిషి పేరు తెచ్చుకున్నాడు. ఈ నెల 22వ తేదిన వెంకట్రాజం మృతి చెందాడు. తెలంగాణ ప్రాంతంలోని ఆచారం ప్రకారంగా ముడోద్దులు (మూడో రోజు) చనిపోయిన వ్యక్తి ఆత్మ (ప్రేతాత్మ)కు తృప్తి కలిగించడానికి ఆచారించే పద్దతిలో భాగంగా మూడోరోజు పిట్టకు(పక్షి) పెట్టారు. అందులో శాఖహారం, మాంసాహారం తెలంగాణ ప్రాంతంలో లభించే మద్యం, ఇతర పానీయాలు పక్షికి పెట్టగా ఆరోజు గంటల తరబడి వేచి చూసిన కుటుంబ సభ్యులు ఎంత ప్రార్థించి వేడుకున్న పక్షి రూపంలో వచ్చి ఆహార పదార్థాలను ముట్టకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, మిత్రులు తీవ్ర నిరాశకు గురైయ్యారు. ఐదోవ రోజు పక్షికి యదావిధంగా అన్ని రకాల ఆహార పదార్థాలతో పాటు వెంకట్రాజం వృద్దాప్యంలో టైంపాస్ కోసం స్నేహితులతో ఇష్టపూర్వకంగా ఆడుకునే పేకాట ఆడేవాడు. ఆయన స్నేహితుల ఆలోచన మేరకు ఒక విస్తారాకులో శాఖహార, మాంసాహార పదార్థాలతో పాటు కొత్త పేకాట ఆడే సెట్ తీసుకువచ్చి ఆహార పదార్థాలతో పాటు పక్కనపెట్టారు. ఇక ఏముంది ఆ మరుక్షణంలోనే వెంకట్రాజం రూపంలోని పక్షులు బలగం సినిమాలో మాదిరిగానే అన్నింటిని ముట్టి ఇష్టపూర్తిగా ఆరాగించాయి. దీనితో ఆ కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందోత్సాహానికి ఆవదుల్లేకుండా పోయాయి. గ్రామంలో స్నేహితులు ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ ప్రాంతంలోని గ్రామాలలో ఆనాథిగా మరణించిన వ్యక్తి ఆత్మకు, ప్రేతాత్మలను సంతృప్తి పర్చేందుకు గ్రామాలలో తెలంగాణ కట్టుబాట్లకు అనుగుణంగా ఆహార పదార్థాలను పక్షులకు అందించేందుకు మూడోరోజు,. ఐదోవ రోజు, తొమ్మిదోవ రోజు పక్షికి సమర్పించి 10వ రోజు కర్మలు నిర్వహించి, 11వ రోజు గరుడపురాణంలో పేర్కొన్న ఆచారాలకు కట్టుబడి 11వ రోజును (దినాలు)గా ఘనంగా బ్రాహ్మణులతో పూజలు నిర్వహించి మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత 10సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలోని మనుషుల అలవాట్లకు అనుగుణంగా చనిపోయిన కుటుంబాల వారు పక్షులకు ఆహారాన్ని వడ్డించేటప్పుడు శాఖహారం, మాంసాహారం, కల్లు, మద్యం, చనిపోయిన వ్యక్తికి ఇతర అలావాట్లు ఉంటే పాన్, గుట్కా, సిగిరేట్ ఇలాంటి పదార్థాలను కూడా పక్షికి పెట్టే ఆహారాల వెంట సమర్పిస్తున్నారు. ఆబాది జమ్మికుంటలో జరిగిన వెంకట్రాజం ఆత్మ సంతృప్తి కోసం బందుమిత్రులు పేకముక్కలను ఆయన 5వ రోజు సమర్పించి ఆ వ్యక్తి మీద వీళ్లకు ఉన్న అనుబంధాన్ని ఈ సమాజానికి చాటిచెప్పారు. బలగం సినిమా-2గా ఈ ప్రాంతంలో చిత్రవిచిత్రంగా ప్రచారం జరుగుతోంది. కుటుంబ సభ్యుల ప్రేమానురాగాలను ఈ ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.





# ఎస్ఆర్ఆర్ కళాశాలలో చేరండి

**- ప్రవేశాల కొరకు అధ్యాపకుల ప్రచారం**

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో డిగ్రీ విద్యార్థుల ప్రవేశాలు కొరకు ఎస్ఆర్ఆర్ డిగ్రీ,పిజి కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల,మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ఆర్ కళాశాల గురించి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.విద్యార్థులను కలిసి ఎస్ఆర్ఆర్ కళాశాల (అటానమస్) అందిస్తున్న పలు కోర్సులు విద్యా అవకాశాలు ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి కార్యక్రమాలు,మంచి గ్రంథాలయం తదితరాలు గురించి అధ్యాపకులు వివరించారు. ఇంటర్ ఉత్తీర్ణులు దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి,టిజిసిజి టిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంధర్‌రెడ్డి,అకాడమీ కో ఆర్డినేటర్ డాక్టర్ టి.మహేష్,కంప్యూటర్ లెక్చరర్ ఎం.మహేంధర్, తెలుగు లెక్చరర్ ఏ.నిరోషాలు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** పేద ప్రజలకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అండగా నిలుస్తున్నారని, పేద ప్రజల కోసం ప్రతిక్షణం ఆలోచించే గొప్ప మనసున్న నాయకుడు ఈటల రాజేందర్ అని కోరపల్లి గ్రామస్థులు అంటున్నారు. శనివారం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నాడని తెలిసి కోరపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలు వారి ఆరోగ్య సమస్యలను ఈటల రాజేందర్ దృష్టికి తీసుకు వెళ్ళడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోరపల్లి గ్రామానికి బస్సును పంపించి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 40 మంది పేదవారిని ఉచితంగా వైద్యం చేపించడం కోసం హైదరాబాద్ లో ఆర్‌విఎం హస్పటల్ కు తీసుకెళ్ళాడని, ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే కావడం అదృష్టంగా భావిస్తున్నామని గ్రామ ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఈటల రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మా గ్రామానికి బస్సు రావడానికి సహకరించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గిరవేన అయిలయ్య యాదవ్, కోరపల్లి గ్రామ బిజెపి నాయకులు ఉయ్యాల రాకేష్ గౌడ్, గుడ్ల రాజ్ కుమార్, బండారి శ్రీను, కనవేన సమ్మయ్య, బైరెడ్డి సమ్మిరెడ్డి, ఎండి. అషు తదితరులు పాల్గొన్నారు.

# హైపవర్ కమిటీ వేతనాలు, లేబర్ చట్టాల అమలు కోసం వేజ్‌బోర్డు ఒప్పందంలో వ్రాసుకున్నాం

**- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య**

**- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జూన్ 4న ఛలో కొత్తగూడెం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, లేబర్ చట్టాల అమలు కోసం ఒప్పందంలో వ్రాసుకున్నామని, జెబిసిసిఐ అగ్రిమెంట్‌లను సింగరేణిలో అమలు చేయడంలో గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ యూనియన్ వైఫల్యం చెందిందని, టిబిజికెఎస్ నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టు కార్మికులకు అవి అమలు కావడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ ఇంక్లయిన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న బొగ్గు గని కార్మికుల పదకొండవ వేజ్‌బోర్డు ఒప్పందం ఆలస్యమైనా మంచి ఒప్పందం చేసుకోవడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యం వల్లే వేజ్‌బోర్డు ఒప్పందం ఆలస్యం జరిగిందని అన్నారు. ఈ వేజ్‌బోర్డులో బేసిక్‌పై 19శాతం, అలవెన్సులపై 25శాతం పెంచుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జూన్ 4న ఛలో కొత్తగూడెంను నిర్వహిస్తున్నామని, కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జిడికె 11వ గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేంలో నాయకులు ఆరెల్లి పోశం, మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, ఎం.సంపత్, గడ్డం రాములు, ఆరెల్లి రాజేశ్వర్ రావు, జక్కుల శ్రీనివాస్, కత్తుల మల్లేష్, మందల కిరణ్, చెప్యాల భాస్కర్, రామస్వామి, అమీర్ ఖాన్, గోషిక మోహన్, కె.కనకరాజ్, ఎంఎ.గౌస్, శనిగల శ్రీనివాస్, సూర్య, ప్రీతం తదితరులున్నారు.



# కలెక్టరేట్ ముందు బీజేపీ నిరసన దీక్ష

**- వడగళ్ల బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్**

**జనగామ టౌన్, మే27 ప్రభాతవార్త :**
వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. శనివారం బీజేపీ కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేలు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు రైతులకు ఒక్కరూపాయి కూడా అందలేదని, నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రాంతిపదికన నష్టపరిహారం అందించాలని, లక్షరూపాయల రుణమాఫీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే రైతులు సరైన సమయంలో తగిన బుద్ధిచెబుతారని, రైతు సమస్యలపై రైతులకు న్యాయంజరిగేంత వరకు బీజేపీ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ భాస్కర్‌రెడ్డి, వేణు,



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, దుబ్బ రాజశేఖర్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, అసెంబ్లీ కన్వీనర్లు బల్ల శ్రీనివాస్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, యువమోర్చ అధ్యక్షులు మహిపాల్, బొజ్జపల్లి సుభాష్, పెద్దోజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం అడిగిన అధికారిని సస్పెండ్ చేయాలి

**- జేపీసీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు**

**జనగామ, మే27 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలో గిరిజన యువకుడు బానోతు మల్లేశ్ అనే యువకుడు ఇల్లు కట్టుకోవాలనే కళతో కష్టపడి దాచుకున్న డబ్బుతో జనగామ పట్టణంలో లక్ష్మీబాయి కుంట వద్ద 150గజాలలో ఇల్లు కట్టుకునేందుకు టీఎస్ బి పాస్ వెబ్‌సైట్‌లో 44వేల చాలన్ కట్టి అనుమతి కోసం దరఖాస్తు చేశాడు. ఇట్టి దరఖాస్తును కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే డీటీ నరేష్ అనే




అధికారి దర్యాప్తు చేసి రూ.10వేలు లంచం అడగగా దరఖాస్తు దారుడు నిరాకరించడంతో ఎటువంటి సమస్య లేకున్నా ప్లాట్ అనుమతిని తిరస్కరించాడు. దీంతో బాధితుడు జనగామ జేఏసీ నాయకులను సంప్రదించగా శనివారం ఉదయం జనగామ జిల్లా జేఏసీ నాయకులు బ్యానర్‌పట్టుకుని కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలిపి జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ని కలిసి సదరు అధికారిని సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జేఏసీ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, సల్ల మహేష్, వెంపటి అజయ్, మద్దెల కార్తిక్, అప్పు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వెల్ది ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి



**రఘునాథపల్లి, మే27 ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను ఆయన నివాసంలో వెల్ది ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను వెల్ది,అశ్వరావుపల్లి గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మ కృష్ణారెడ్డి, నిమ్మ రామ్‌రెడ్డి, రావుల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎండలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రఘునాథపల్లి, మే27 ప్రభాతవార్త :**
వేసవికాలం ఈసంవత్సరం తీవ్రమైన ఎండలు, వడగాల్పులు ఉన్నందున మండల ప్రజలు ఎండలకు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు ఉదయం 11గంటలకు పనులు ముగించుకుని ఇండ్ల లోనే ఉండాలని ఆయన సూచించారు. ముఖనయంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకూడదని ఆయన అన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరుకూడా బయటకు వెళ్లకూడదని ఆయన సూచించారు. ఎవరికైనా వడదెబ్బ తగిలి అస్వస్థత అనిపించినా వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలి వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఎంపీటీసీ ఆధ్వర్యంలో పోచమ్మ గుడి నిర్మాణం



**చిల్పూర్, మే27 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి నిర్మాణం దాత స్థానిక ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకటి రవీందర్ చేతుల మీదుగా పనులు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంకటి రవీందర్, ఎంపీటీసీ మోతె శ్రీనివాస్, మోతె దేవయ్య, నీరటి రాజు, కొలెపాక శివయ్య, బొట్టు యాదగిరి, బీమగోని పవన్, బీమగోని శ్రీనివాస్, డీలర్ యాదగిరి, భూక్యలాలు, తేజావత్ వీరన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని అభినందించిన అధికారులు



**రఘునాథపల్లి, మే27 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఏర్పాటైన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్ కలిసి నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు మేకల రవీందర్, ప్రధాన కార్యదర్శి బంద రవీందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ హాషీం, వెల్దిసర్పంచ్ కొయ్యడ మల్లేశ్, మండలబీఆర్ఎస్ పార్టీ నాయకులు నామాల బుచ్చయ్య, దుబ్బాక హరీష్‌గౌడ్, తిప్పారపు మమత, తిప్పారపు రమ్య, ఎడ్ల బాలరాజ్, మోడల్‌స్కూల్ పీఈటీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య అందిస్తున్నట్టుగా ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అన్నారు. శనివారం గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాల కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యర్థులను చేర్పించడం ద్వారా ఉచిత విద్యా, పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్ సౌకర్యం ఉంటుందన్నారు. అనుబజ్ఞులైన అధ్యాపకులచే కార్పోరెట్ కళాశాలకు దీటుగా విద్యర్థులకు విద్యాభోదన అందిస్తున్నట్లుగా తెలిపారు. విద్యార్థకు విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లో భాగంగా సాంస్కృతిక పోటీలు, క్రీడలు నిర్వహిస్తున్నట్లుగా ఇంటింటా అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థలను చేర్పించాలని ఆయా విద్యార్థుల తలి, తండ్రులను కోరారు. ప్రిన్సిపాల్ సిహెచ్ మోహన్ ఆదేశాల మేరకు ఆధ్యపకులు యాసరవేని పర్శరాములు, మాదాసు చంద్రమౌళి ప్రచారంలో పాల్గొన్నారు.

## 8న అంగారిక ప్లాట్ల వేలం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
అంగారిక టౌన్ షిప్‌పై తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గల రైతు వేదికలో ప్రీబిడ్ సమావేశం శనివారం నిర్వహించారు.సమావేశంలో స్దానిక తహసీల్దార్ కనకయ్య గారు మాట్లాడుతూ..అంగారికా టౌన్‌షిప్ తుది దశ (4)వ విడుత ప్రత్యక్ష వేలం ద్వారా 75 ప్లాట్లు అమ్మకం ప్రక్రియ జూన్ 8న మహాత్మానగర్ లోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.నివాస స్దలం ప్లాట్ లకు చదరపు గజానికి రూ.6వేలు,వాణిజ్య స్దలం చదరపు గజానికి రా. 8 వేల చొప్పున వేలం వేయనున్నట్లు వివరించారు. టౌన్‌పిప్ అభివృద్దిలో భాగంగా ఎలక్ట్రిసిటీ పనులు ప్రారంబించాలని ఎర్కోన్నారు.వేలంలో పాల్గోనే వారు ఎదరఖాస్తుతో పాటు ధరావత్తు సొమ్ము డిస్ట్రిక్ట్ కలెక్టర్ కరీంనగర్,రాజీవ్ స్వగృహ పేరున రా.10 వేలు డిడి,మరియు పాత రాజీవ్ స్వగృహ దరఖాస్తుదారులు ఎవరైతే 3వేలు లేదా 5వేలు రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించారో ఆ ఒరిజినల్ ఈ- సేవ రసీదు మరియు ఏవేని రెండు ఐడెంటీ ప్రూఫ్‌లను సుడా కార్యాలయంలో అందజేసి టోకెన్ పొంది అలాగే జూన్8న,జరిగే వేలం పాటలో పాల్గోనాలని వివరించారు.వేలంలో ప్లాట్ తీసుకున్నవారు మొత్తం సొమ్ము ఏడు రోజుల్లో 35 శాతం,45 రోజుల లోపు 33శాతం,90రోజులలోపు 33 పేమెంట్ చేయాలని తెలిపారు.మొత్తం అమౌంట్ నెలలోపు పేమెంట్ చేస్తే 2శాతం రాయితీ ఉంటుందని పేర్కోన్నారు సమావేశంలో సుడా సీసీఓ,డీటీసీపీఓ అంజనేయులు,తహసీల్దార్ సురేఖ,రాజీవ్ స్వగృహ ఏఈ చిరం.ఈవి తదితరులు పాల్గోన్నారు.

## పేదింటి పెళ్లికి పుస్తె,మట్టెలు అందచేత

**జఫర్‌గడ్, మే27 ప్రభాతవార్త :**
మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన నిరుపేద యువతికి ఉల్లెంగుల రోజా వివాహానికి చేర్యాలకు చెందిన ఆర్యవైశ్య దంపతులు దిడిగం సరిత-రమేష్ దంపతులు పుస్తె,మట్టెలు అందచేశారు. యువతి తండ్రి కృష్ణమూర్తి గతంలోనే మరణించాడు. ఇప్పటికే ఒక సోదిరి వివాహం జరగగా, మరొక సోదరి వివాహం జరగాల్సి ఉంది. కాగా, స్థానిక స్వచ్ఛంద సేవకుడు పల్లెరాజిరెడ్డి స్పందించి దాతల సహాయంతో పుస్తె,మట్టెలు రోజా కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు సురేష్, ముదిరాజ్‌సంఘం అధ్యక్షుడుపాల్గొన్నారు.

## విఓఏలకు కాంగ్రేస్‌పార్టి అండగా నిలుస్తుంది

**గార్ల, మే27 ప్రభాతవార్త:**
విఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు చేపట్టిన సమ్మెకు కాంగ్రేస్‌పార్టి అండగా నిలుస్తుందని మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆద్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 41రోజులకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన సమ్మె శిభిరాన్ని సందర్శించి మాట్లాడుతు తక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్న విఓఏలకు వేతనం 26వేలకు పెంచి ఉద్యోగభద్రత కల్పించాలని, 10లక్షల సాధ్రారణ భీమా, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కాంగ్రేస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, సుందర్, గుడిచుట్టు నవీన్, బిఎస్పినాయకులు గిన్నారపు మురళి తదితరులున్నారు.

# రామగుండం బరిలోకి మరో కార్మిక నాయకుడు ?

**- సమాయత్తమవుతున్న రియాజ్ అహ్మద్**
**- అనుభవమే పెట్టుబడి - కార్మికులేనా సంపద**
**- కార్మిక వర్గాల అబీష్టం మేరకు నిర్ణయం**
**- అన్ని వర్గాల అభివృద్ధే నా ధ్యేయం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఈసారి ఎన్నికలలో పోటీ చేయడానికి హెచ్ఎంఎస్ సీనియర్ నాయకుడు రియాజ్ అహ్మద్ సిద్ధమవు తున్నాడు. ఈ మేరకు ఆయన అన్ని రకాలుగా సిద్ధమవ తున్నారు. కార్మికుల ఓట్లు కీలకమైన తీర్పు కార్మికుల అభిప్రాయానికి పట్టం కట్టే రామగుండం నియోజక వర్గం నుంచి రియాజ్ అహ్మద్ ఎట్లాగైనా ఎన్నికల పోటీలో దిగి విజయం సాధించాలన్న పట్టుదలతో రియాజ్ అహ్మద్ తనదైన శైలిలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ సమీపంలోని గట్టేపల్లి గ్రామంలో జన్మించిన ఆయన కరీంనగర్‌లో విద్య పూర్తి చేసి గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ సంస్థలో టెక్నిషియన్‌గా ఉద్యోగంలో చేరారు. వాస్తవానికి గోదావరిఖని పట్టణం రూపుదిద్దుకోక ముందు ఈ ప్రాంతంలో అడ్డగుంటపల్లి ఆయన అమ్మమ్మ గ్రామం కావడం రియాజ్‌కు అనుకోకుండా ఏర్పడిన మరో సోషల్ స్టేటస్‌గా మొదటి నుంచి ఆయనకు సంక్రమణ జరిగింది. అలాగే రియాజ్ అహ్మద్ తాత కూడా అడ్డగుంటపల్లిలో ఒక పెద్ద భూస్వామి కావడం కూడా ఈయనకు మరొక మెట్టు నవాబుల సంతతిగా కూడా దక్కింది. గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి సంస్థలో టెక్నిషన్‌గా చేరిన ఆయన మంచి సోషలిస్ట్ భావజాలంతో ఉండేది. ఆ తరువాత సింగరేణి కాలరీస్ సంస్థలో అధికారుల, పెత్తందారి విధానం, కార్మికుల పట్ల వ్యవహరించే బానిసత్వ విధానాలు ఆయనను మరింత మిలిటెంట్ విధానంతో ఒక స్వచ్ఛంద భావజాలంతో ఒక అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఆ అసోసియేషన్ నాయకత్వం బాధ్యలతో అప్పుడప్పుడే పురుడు పోసుకున్న కార్మిక సంఘాల సమాఖ్య, పౌర హక్కుల ఉద్యమంలో కూడా అనివార్యంగా సానుభూతి పెరగడం కొంత మంది సానుభూతి పరులకు అండగా నిలిచాడు. అలాగే అనివార్యంగా వారికి మనో ధైర్యం నూరిపోసే నాయకునిగా రియాజ్ అహ్మద్ ఒక నక్సలైటు నాయకునిగా ముద్రపడింది.

ఈ విషయంలో అనేక సందర్భాలలో ఆయన కొంత మంది పోలీసు అధికారుల నుంచి నిర్బంధాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ విపత్కర పరిస్థితులలో కూడా ఆయన ఏ రాజకీయ పార్టీకి అనుసంధానం లేకుండా సోషలిస్ట్ భావాలతో రాజకీయాలకు అతీతంగా దేశంలో కొనసాగుతున్న హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్)లో సభ్యత్వం స్వీకరించి సింగరేణి కాలరీస్ కంపెనీలో ఏర్పాటు చేశారు. అప్పుడు ఉన్న రియాజ్ సహచరుల సహకారంతో సింగరేణిలో హెచ్ఎంఎస్ నెలకొల్పి రాజకీయాలకు అతీతంగా ఇండియన్ రైల్వేతో దత్తా సామంత్, జార్జ్ ఫెర్నాండెజ్ లాంటి కార్మిక నాయకుల స్ఫూర్తితో ముఖ్యంగా జయప్రకాష్ నారాయణ్ ఆశయాలకు అనుకూలంగా, స్ఫూర్తితో నెలకొల్పిన హెచ్ఎంఎస్‌లో కొనసాగుతూ కార్మిక పక్షపాతిగా సింగరేణి కాలరీస్‌లో కార్మికుల నోటిలో నాలుకగా సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మికులతో మమేకమై ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన సంఘంగా ఒక జాతీయ స్థాయిలో కొనసాగుతున్న హెచ్ఎంఎస్‌కు సింగరేణి సంస్థలో కార్మిక వర్గంలో చెరగని ముద్ర వేసుకున్నారు. సింగరేణి సంస్థలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిన సుదీర్ఘ చరిత్ర కలిగిన హెచ్ఎంఎస్ నాయకులుగా రియాజ్ అహ్మద్ ఒక గుర్తింపు పొందిన లీడర్‌గా ఉన్నారు. సింగరేణి కార్మిక నాయకునిగా గుర్తింపు పొందిన రియాజ్ రామగుండం అసెంబ్లీ ఎన్నికలలో పోటీకి దిగే అంశంపై కార్మిక వర్గాలలో ఇప్పటికీ ఒక చర్చ జరుగుతుంది.

# దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన ఘనత దుద్దిళ్ల కుటుంబానిదే

**- డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో దళితులకు ఎందుకు ఇవ్వలేదు**
**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్**

మంథని - ప్రభాతవార్త




దళితుల అభివృద్ధి కోసం మంథని నియోజకవర్గంలో అహర్నిషలు కృషిచేస్తున్న కుటుంబం దుద్దిళ్ల కుటుంబమని తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కేవలం ఒక్క కులానికో, మతానికో చెందిన వ్యక్తికాదని అన్నివర్గాలకు చెందిన నాయకుడని మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లోని శుభకార్యాలయాలకు పట్టణానికి చెందిన బ్రాహ్మణ పురోహితులే చేశారని దళితవాడల్లో పెళ్లిళ్లకు బ్రాహ్మణపురోహితులను తీసుక వచ్చే భాద్యత ఎమ్మెల్యేదే అని జడ్పీ చైర్మన్ అనటం అవివేకానికి నిదర్శనమన్నారు. 2014నుండి నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి బ్రాహ్మణులను ఎందుకు తీసుకరాలేదని ఆయన ప్రశ్నించారు. వరదల సమయంలో అంబేడ్కర్ నగర్ నీటిలో మునిగిపోతే వారిని ఆదుకోలేని వ్యక్తి ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓట్ల రాజకీయం చేస్తున్నాడని ఆయన అన్నారు. వరదల సమయంలో అంబేడ్కర్ నగర్‌లో ప్రతిఇంటికి బియ్యం బస్తా నిత్యవసర సరుకులు అందించిన ఘనత శ్రీధర్‌బాబుకే దక్కుతుందన్నారు. అంబేడ్కర్ నగర్ ప్రజలకు గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు మినహా నేటి వరకు ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేదన్నారు. మంథనిలో నిర్మించి ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో దళితులకు ఎందుకు కేటాయించలేదని ఇదేనా బిఆర్ఎస్ నాయకులకు దళితులపైన ఉన్న ప్రేమ అని ఆయన అన్నారు. శ్రీపాదకాలనీలో దళితులకు ఇంటిస్థలాలు ఇచ్చిన ఘనత శ్రీదర్‌బాబుకు దక్కుతుందన్నారు. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించి మంథనికి వచ్చిన సందర్భంగా ప్రజలు కార్యకర్తలు చూపిన అభిమానాన్ని తట్టుకోలేక జడ్పీచైర్మన్ ఓటమి భయంతో చౌకబారు విమర్శలు చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీకల మల్లేశ్, మంథని సత్యం, ఏల్పుల రాజయ్య, పోలు శివ, అజీంఖాన్, పేరవేన లింగయ్యయాదవ్, లైశెట్టి రాజు, ఒడ్నాల శ్రీనివాస్, మంథని రాకేశ్, రాంరాజశేఖర్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటితో మంథనికి ఏలాంటి మేలు జరుగలేదు

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణం మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ మారిన తరువాత ఏలాంటి మేలు జరుగలేదని పైగా ప్రజలపైన పన్నుల బారం పడిందని ఉపాధిహామి పథకం ఊడిపోయిందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మంథని కూరగాయల మార్కెట్‌ను సందర్శించి అక్కడి వర్తకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ అయిన తరువాత ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఇక్కడ ఇంటి పరి మ్రిషన్లకు లక్షలరూపాయలు వసూలు చేస్తున్నారని ప్రజలకు ఏలాంటి న్యాయం జరుగటం లేదన్నారు. మార్కెట్ పరిస్తితి మరిదారుణంగా తయారైందన్నారు. ఎక్కడ చూసిన మురుగు పేరుకపోయి ఉంటుందని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని కనీసం చెత్తకుండీలు, డంప్ యార్డులు లేవన్నారు. కూరగాయల మార్కెట్‌లో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, ముత్తారం ఇంచార్జీ పోతరవేన క్రాంతికుమార్, నాయకులు బోగోజు శ్రీనివాస్, సబ్బని సంతోష్, కోరబోయిన మల్లికార్జున్, బూడిద తిరుపతి, దాసరి శ్రవణ్, ఎడ్ల సాగర్, పార్వతి విష్ణు, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఫిష్ పెస్టివల్ స్టాల్స్ బుకింగ్ కోసం మే 30లోగా సంప్రదించాలి

**- జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఫిష్ ఫెస్టివల్ స్టాల్స్ బుకింగ్ కోసం మే 30లోగా సంప్రదించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 8 నుంచి జూన్ 10 వరకు పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఫిష్ ఫెస్టివల్ (చేపల పండుగ) నందు వివిధ రకాల చేప ఉత్పత్తులు, వంటకాలు తయారు చేసి అమ్మకునే ఔత్సాహిక మహిళ, పురుష మత్స్య సహకార సంఘాల సభ్యులు, పారిశ్రామిక వేత్తనలు స్టాల్స్ బుక్కింగ్ కోసం ఈ నెల 30లోగా జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9966225646లో సంప్రదించాలని జె.భాస్కర్ ప్రకటనలో తెలిపారు.

# మార్పు పేర్ల మార్పులతో ఆదేశాలు ఇవ్వకుండా సింగరేణి నిర్లక్ష్యం

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



మారు పేర్లతో పని చేస్తున్న కార్మికుల అసలు పేర్ల మార్పులో ఆదేశాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై శనివారం జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. డిప్యూటీ లేబర్ కమీషనర్ సమక్షంలో మారుపేర్ల మార్పుపై ఒప్పందం జరిగిందని, ప్రభుత్వ పరిధిలో జరిగిన చర్చల్లో ఒక అంగీకారానికి వచ్చి మారు పేర్లు మార్చేందుకు ఆదేశాలు జారీ చేస్తామని, సర్క్యూలర్ రూపేనా విడుదల చేస్తామని తెలిపిన సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం మానుకొని ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేయాల్సి వస్తుందని అన్నారు. 11వ వేజ్‌బోర్డులో మెరుగైన ఒప్పందాల కోసం బిఎంఎస్ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వేజ్‌బోర్డు ఒప్పంద విజయోత్సవాలను నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు సాయవేణి సతీష్, మాదాసు రవందర్, పెంచాల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, జెల్ల తిరుపతి, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, పోతరబోయిన విజయ్ కుమార్, పింగలి అజయ్ కుమార్, సంగాని సాంబయ్య తదితరులున్నారు.

# మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు

మంథని - ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకుని తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న మహానాడుకు శనివారం మంథని నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో జరుగుతున్న మహానాడులో పాల్గొనటానికి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిలా పార్లమెంటరీ పార్టీ నాయకుడు మెండె రాజయ్య, భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకుడు అందె భాస్కరాచారి, తెలుగుయువత నాయకుడు బడుగు మహేశ్, కమాన్‌పూర్ అధ్యక్షుడు మట్ట శంకర్, అభిలాష్, గిరిష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం




గంగాధర ప్రభాతవార్త:
తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని చొప్పదండి కాంగ్రెస్ నియోజక వర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. రిజర్వుడ్ నియోజకవర్గాల్లో లీడర్‌షిప్‌డెవలప్‌మెంట్ మిషన్ కార్యక్రమంలో భాగంగా గంగాధర మండల కేంద్రంలోని ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సహం వచ్చిందని ఆదే ఊపులోతెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ముఖ్యంగా రిజర్వుడ్ నియోజక వర్గాల్లో గెలుపే లక్ష్యంగా చేసుకుని ఏఐసిసి పెద్దలు ఎల్‌డిఎమ్మార్సీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం ఉందన్నారు. అనంతరం ఎల్‌డిఎమ్మార్సీ కార్యక్రమానికి కో ఆర్డినేటర్‌గా నియమించబడ్డ సిరిసిల్ల మాజీ మార్కెట్ చైర్మెన్ సంగీత శ్రీనివాస్ మాట్ ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ గోదురి మైపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గంగాధర, చొప్పదండి, కొడిమ్యాల, బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చెలివెరి నారాయణ, వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, బీమ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్లా జిల్లాల బిసి సెల్ అద్యక్షులు పులి అంజనేయులు, కూస రవీందర్, రోమల రమేష్, వెల్మ లక్ష్మారెడ్డి, రామిడి రాజిరెడ్డి, చిప్ప లావణ్య, ముద్దం తిరుపతి, బూర్గు గంగన్న, గడ్డం చంద్రమోహన్ రెడ్డి, గడ్డం జీవన్ రెడ్డి, ఏనుగుల కనుకయ్య, బత్తిని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణచారి, చిప్ప చక్రపాణి, ముత్యం శంకర్, నాగుల వంశీ, ఆరు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ప్రత్యేక పారిశుద్య పనులు



చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని 11వ వార్డులో ప్రత్యేక పారిశుద్య పనులను మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ 11వ వార్డు కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ ఆద్వర్యంలోనిర్వహించారు. వార్డులలో మురికి కాలువలో ఉన్న మురికిని గడ్డిని పారిశుద్ద్య సిబ్బందితో తొలగించారు. చుట్టుప్రక్కల గల పిచ్చి మొక్కలను, మట్టి కుప్పలను తొలగించి రోడ్డుకు ఇరువైపుల చదను చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఇంచార్జీ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ. అంజయ్య, జూనియర్ సహాయకులు పి. రవీందర్, కె. శ్రీదర్ రెడ్డి, ఎన్. రాజయ్య, ఇంచార్జీ సానిటరి సూపర్‌వైజర్ ఆర్. కొమురయ్య, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై అవగాహన సమావేశం




చొప్పదండి ప్రభాతవార్త:
మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని అంబేద్కర్ సమావేశ మందిరంలో ఓటర్ నమోదుపై నియోజక వర్గ స్థాయిలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ నమోదు, తొలగింపులు మార్పులు, చెర్పులు తదితర అంశాలపై బూత్ స్థాయి అధికారులు, నియోజకవర్గస్థాయిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి శ్రీలత రెడ్డి, పాల్గొనగా చొప్పదండి తహసీల్దార్ అంబటి రజిత నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ్‌కుమార్, నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించి గ్రామాల్లో పర్యటించాలి

చొప్పదండి ప్రభాతవార్త:
బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించిన తర్వాతనేగ్రామాల్లో పర్యటించాలని బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు దొంతిసారపు సంపత్ హెచ్చరించారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో రైతు వేదికను ప్రారంభించేందుకు ప్రజా ప్రతినిధులు రావడంతో ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరకు పదివేల నష్టపరిహారం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి రెండు నెలలు గడస్తున్న ఇప్పటివరకు రైతులకునష్ట పరిహారం అందలేదని అన్నారు. తక్షనమే అందించకుంటే కిసాన్ మోర్చా అద్వర్యంలో ఆందోళన చెపడుతామని హెచ్చరించారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్యహత్య



గంభీరావుపేట, ప్రభాతవార్త :
గుర్తు తెలియని ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్యహత్యకు పాల్పడిన సంఘటన గంభీరావుపేట మండలంలో శనివారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని లింగన్నపేట శివారులోని చిప్పలపల్లి అడవి ప్రాతంతో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మహేష్, తెలిపారు. మృతుడు ఎరుపు కలర్ బనీన్, నలుపు కలర్ జిన్‌ప్యాంట్ ధరించినట్లుగా, మృతుని కుడి చేతిపైన జోదబాయి పచ్చబొట్టు ఉన్నట్టు ఎస్సై వివరించారు. మృతుడు ఇతర రాష్ట్రలకు చెందిన వ్యక్తిగా అనుమానం వ్యక్తం చేశారు. జీవనోపాధికై ఈ ప్రాంతంలో ఏదో ఒక పనిలో ఉన్నట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. ఎవరైన ఇతని సమాచారం తెలిస్తే వెంటనే గంభీరావుపేట ఎస్సైకి సమాచారం అందించాలని కోరారు.

## ఘనంగా రమాబాయి వర్ధంతి వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త, :
మాతృత్వానికి నిలువెత్తు నిదర్శనమైన రమాబాయి 88వ వర్ధంతి వెడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో పాటిరాజం విగ్రహం ఆవరణలో రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భవిష్యత్ కోసం తన కన్న పిల్లలను చంపుకున్న మాతృమూర్తి అని వారు కోనియాడారు. కార్యక్రమంలో దోసల రాంచంద్రం, గాధం బాలనర్సు, టేకుమల్ల రాజు, చెరిపల్లి బాలచందర్, సురేష్, పెండల శ్రీనివాస్, దోసల వెంకటరాజంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరం



రామగిరి-ప్రభాతవార్త
లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం రామగిరి మండల కేంద్రంలో న్యాక్ సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని

భవన నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ జిల్లా అద్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ శిక్షణ శిబిరం రామగిరి మండలం రత్నాపూర్ బస్టాండ్ ప్రక్కన బిల్డింగ్ లో ఈ నెల 31వరకు అప్లికేషన్ తీసుకోవడం జరుగుతుందని, ఈ శిక్షణను వినియోగించుకునే వారు తమ లేబర్ కార్డు, ఆదార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, రేషన్ కార్డు జిరాక్స్‌లు మరియు రెండు ఫోటోలు ఇవ్వగలరని పూర్తి వివరాలకోసం 7780421180 సంప్రదించగలరన్నారు. తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు, ప్లంబర్ మరియు ఎలక్ట్రీషన్, పెయింటర్స్, కార్పెంటర్స్‌కు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ 15 రోజులు జరుగుతాయని, శిక్షణ కాల వ్యావధిలో రోజుకు రూ:300 ప్రతీ ట్రైనీకి స్టైఫండ్ ఇస్తారని, శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధేవిధంగా శిక్షణ కాల వ్యావధిలో మద్యాహ్న భోజన సౌకర్యం ఉంటుదన్నారు. అలాగె నిర్మాణ కార్మికులపై ఆధారపడిన నిరుధ్యోగ బాలికలు మరియు మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ 90 రోజులు నిర్వహించి వారికి ఫ్రీగా కుట్టు మిషన్ తో పాటు సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని రామగిరి మండల నిర్మాణ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పిల్లలకు విటమిన్ ఎ ఇవ్వడం ద్వార కంటిచూపు మెరుగు పడుతుంది

-సర్పంచ్ ఎండి.మంజూర్



రామగిరి-ప్రభాతవార్త
పిల్లలకు విటమిన్ ఎ ఇవ్వడం ద్వార కంటిచూపు మెరుగు పడుతుందని లొంక కేసారం సర్పంచ్ ఎండి. మంజూర్ అన్నారు. 9నెలల నుండి 5సంవత్సరాల పిల్లలకు శనివారం రామగిరి మండలం లొంక కేసారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎండి. మంజూర్ ఆద్వర్యంలోవిటమిన్ ఎ మరియు ఓఆర్ఎస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల కంటిచూపు మెరుగు పడడానికి, దూర దృష్టికి విటమిన్ ఎ ఎంతగానొ ఉపయోగపడుతుంద న్నారు. అదేవిధంగా ఎండలు ఎక్కువగా ఉండడం వలన పిల్లలు అలసి పోకుండా, బాడీ డీహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిహెచ్‌పి నీరజ, ఏఎన్ఎం తిరుమల, అంగన్‌వాడి శ్యామల, ఆశ వర్కర్లు శారద, స్వప్న పాల్గొన్నారు.

## జీఎం ఆర్‌జీత్రి టి వి రావును ఘనంగా సన్మానించిన సింగరేణి మైనింగ్ స్టాఫ్



రామగిరి-ప్రభాతవార్త
మే నెలలో పదవి విరమణ పొందుతున్న సంధర్భంగా జీఎం ఆర్‌జీత్రి తన్నీరు వెంకటేశ్వర రావును తన చాంబర్ లో సింగరేణి మైనింగ్ స్టాఫ్ కన్వీనర్ మాదాసు రామ్మూర్తి, కో కన్వీనర్ నాగెల్లి సాంబయ్య ఆద్వర్యంలో గౌరవ సూచకంగా శాలువా, బొకేతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా వారు చేసిన సేవలను కొనియాడుతూ వారిని పలువూరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వారి వెంట మైనింగ్ స్టాఫ్ నాయకులు వెంకట స్వామి, బత్తుల రమేష్, ఆర్ శ్రీనివాస్, తహర్పాషా, శ్రీను, శ్రీనావాస్, అక్రమ్, మల్లయ్య పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ చొరవతోనే సాంకేతిక విప్లవం

**- ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ - మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్**



**చందుర్తి, ప్రభాతవార్త :**

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చొరవతోనే దేశంలో సాంకేతిక విప్లవం వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయ సమీపంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర, వరంగల్ రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, హాత్ సే హాత్ జోడోయాత్ర తదితర అంశాలను గురించి పార్టీ కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు చెట్టు వేళ్ళలాంటి వారన్నారు. చెట్టు దృఢంగా నిలబడి ఉండడానికి వేళ్ళు ఎంత ముఖ్యమో, కాంగ్రెస్ పార్టీ పథకాలు గడపగడపకు చేర్చడానికి ప్రతి కార్యకర్త అంతే ముఖ్యమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కిన అనంతరం వాటిని అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి తప్పే పార్టీ కాదని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, 104, 108 అంబులెన్స్, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. రాజీవ్‌గాంధీ యొక్క ముందు చూపు వలనే సాంకేతిక విప్లవం వచ్చిందని, నేడు ఐటీ రంగంలో దేశం ఎంతో ముందుకు తీసుకెళ్లడానికి ఆయన దూరదృష్టే కారణమన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ కొత్త నాటకానికి తెరలేపిందని, టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ దశాబ్ది దగాకు గురైందన్నారు. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రం శతాబ్ది అభివృద్ధి సాధించిందని బిఆర్ఎస్ నాయకులు చెబుతున్నారని, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగకపోగా కేసిఆర్ కుటుంబం దశాబ్ది కాలంలో శతాబ్ది సంపాదన పొందిందని ఎద్దేవా చేశారు. బిజెపి దేశానికి పట్టిన చీడపురుగు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ప్రజలకు అందుబాటులో లేరని, అభివృద్ధి గురించి అసలే పట్టించుకోవడం లేదన్నారు. బండి సంజయ్ హిందీ, ఇంగ్లీష్ భాషలలో అనర్గళంగా మాట్లాడకపోవడం వల్ల దేశంలో కరీంనగర్ పరువు పోతోందని ఎద్దేవా చేశారు. తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశానని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారని, నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగంగా చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని ఎంపీ బండి సంజయ్, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌లకు సవాల్ విసిరారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని గ్రామాల్లోని నరపతి గడపకు చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని గుర్తు చేశారు. సోనియా గాంధీ నిర్ణం వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారం అయిందని, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి గ్రామంలో సోనియా గాంధీ ఫోటోకి పాలాభిషేకం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధాననయం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేవలం 600 నరగాములు మాత్రమే అధిక తూకం వేసేవారని, కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం అధికతూకం వేస్తూ రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని, మిల్లర్లు సైతం రైతులను దోపిడీ చేస్తూ ఉన్నా ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం 200 కోట్ల రూపాయలతో ఇతర రాష్ట్రాల్లోని పత్రికల్లో ప్రకటనలు ఇస్తుందని కేంద్ర రాష్ట్ర నరపభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అటు దేశంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ప్రతీ కార్యకర్త శక్తివంచన లేకుండా కృషిచేయాలని అన్నారు. డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న 150 రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయని కార్యకర్తలందరూ అందుకు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకులపై అధిక పన్నులు వేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థలన్నింటిని బిజెపి ప్రైవేటుపరం చేస్తోందని అన్నారు. కేంద్రంలో మోడీ-అమిత్‌షా మేము ఇద్దరం-మాకు ఇద్దరూ అనే విధంగా వ్యవహరిస్తూ దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు. వాళ్లపై కూడా జీఎస్టీ వేసిన ఘనత బిజెపి ప్రభుత్వాన్ని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపెడుతూ మాయల ఫఖీరు మాటలు మాట్లాడుతుందని ఎన్నికల సమయాలలో ప్రజలను మభ్యపెట్టి మాటలతో ఓట్లను పొందే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ గ్రామంలోని ఇల్లు చూపెడితే తాను ఓట్లు అడిగానని, అలాగే రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు చూపెడితే టిఆర్ఎస్ నాయకులు ఓట్లు అడగకుండా ఉంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలేవి నెరవేర్చలేదని, ఇప్పటి వరకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని, ఐదువేల రూపాయల రైతుబంధుతో చేతులు దులుపుకున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో జరుగుతున్న దోపిడీ అందరి కళ్ళముందే కనిపిస్తుందని, కాంగ్రెస్ పాలిస్తున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో క్వింటాల్‌కు 2500 రూపాయల మద్దతు ధరలో ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అవసరమైతే చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి టిఆర్ఎస్ నాయకులను తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. మండలంలోని జెండా పండుగ కార్యక్రమాలతో కార్యకర్తలు ఇంటింటికి వెళుతూ ప్రజలను చైతన్యపరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రజలకు విముక్తి కలిగించడంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు ముస్కు ముకుందరెడ్డి, అంచె రాంరెడ్డి, వేల్పుల దేవస్వామి, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, ధర్మపురి శ్రీనివాస్, సంతపూరి బాలకృష్ణరెడ్డి, పులి సత్యం, గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, ఇందూరి మధు, మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

**- బిజెపి మండల అధ్యక్షుడు సమ్మయ్య - తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై తమ ఉద్యమం కొనసాగుతుందని బిజెపి మండల అధ్యక్షుడు పర్స సమ్మయ్య స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పెద్దపల్లి తహాశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అవసరమైన సౌకర్యాలు అన్ని కల్పించినప్పటికీ ధాన్యం సేకరణలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరికొద్ది రోజులలో వర్షాకాలం ప్రారంభమవుతుందన్న సూచనలతో రైతాంగం ఆందోళనలకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బస్తాకు నాలుగు కిలోలు తరుగు తీస్తూ అన్నదాతలను నిలువునా దోచుకుంటున్నారని మండిపడ్డారు. మిల్లర్ల దోపిడీని అరికట్టాల్సిన ప్రభుత్వం వారితో కుమ్మక్కై పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ.10వేలు నష్టపరిహారం చెల్లిస్తానని ఇచ్చిన హామీ, రెండు నెలలు గడుస్తున్న కెసిఆర్ నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభించాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ.10వేల పరిహారం చెల్లించాలని, ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా ఈ నెల 30న భారీ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పల్లె సదానందం, రేవెల్లి సందీప్, ఎండి.ఫహీం, పుట్ట రవి, మౌటం నర్సింగ్, పెండ్యాల కుమార్, గాండ్ల రవి, తూముల మల్లారెడ్డి, పర్ష శంకర్, కొమిరిశెట్టి రమేష్, కోనేటి సదయ్య, దూలం సతీష్, బొట్టు సది, కామ రాజయ్య, కరుణాకర్, కొప్పుల శ్రీనివాస్, రామస్వామి, తదితరులున్నారు.



# స్వచ్ఛత మనందరి బాధ్యత

**- స్వచ్ఛ పెద్దపల్లిగా మార్చేందుకు సహకరించాలి**

**- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

స్వచ్ఛత మనందరి బాధ్యతని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం శానిటేషన్ సిబ్బందితో సమావ ఏశం నిర్వహించారు. వారికి తడి పొడి చెత్తపై అవగాహన, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 31వ వార్డులో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డితో కలిసి వార్డు ప్రజలకు చెత్తపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ప్రతీ ఒక్కరూ తమ ఇండ్లలో తడి, పొడి చెత్తను వేరు చేసి ప్లాస్టిక్ కవర్లు, సీసాలు వేరు చేసి విజిల్ వేస్తూ వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, ఆర్‌పిలు ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్త మీద అవగాహన కల్పిస్తున్నారని, వారికి సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సెలర్ సాహీదా సాబీర్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్ ఆరేపల్లి సురేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, బొంగోని అనిల్ తదితరులున్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడికి సన్మానం



**చందుర్తి, ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఐజేయూ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చందుర్తి మండల పాత్రికేయులు లాండే ప్రసాద్‌ను కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ శనివారం సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఐజేయూ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులుగా ప్రసాద్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ పాత్రికేయులు గడ్డం తిరుపతిరెడ్డి, పొంచెట్టి మహేష్, నక్క యాకూబ్, నాగరాజు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందనున్న జిఎంకు ఆత్మీయ సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఈనెలాఖరున పదవీ విరమణ పొందనున్న సింగరేణి ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర రావుకు ఓసిపి 1 ప్రాజెక్ట్ ఆవరణలో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందనున్న జిఎం టి.వెంకటేశ్వర్ రావుకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ గడ్డం తిరుపతి యాదవ్, వెంకటేశ్వర్లు, సయ్యద్ సలీం, సదానందం, వెంకటేశ్వర్లు, ఉదయ్ కుమార్, చంద్రయ్య తదితరులున్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ప్రచార పత్రికలు ఆవిష్కరణ

మోత్కూరు, ప్రభాతవార్త :
మోత్కూరులోని శ్రీవెంకటేశ్వర కాలనీలో గల శ్రీవెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ నెల 4 నుండి 7 వరకు ఘనంగా నిర్వహించాలని ఆలయ ట్రస్ట్ కమిటీ వెల్లడించింది. శనివారం ఆలయ ఆవరణలో పుర అధ్యక్షురాలు తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎన్.చంద్రారెడ్డి, వెంకటేశ్వర కాలనీ చైర్మన్ గనగాని నరసింహా తదితరులు బ్రహ్మోత్సవాల ప్రచార పత్రికలను విడుదల చేశారు. 6వ తేదీన కళ్యాణోత్సవం, ఊరేగింపు మహాన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కమిటీ ప్రతినిధులు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక చింతనతో విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ మెంబర్లు, స్థానికులు పైళ్ల సోమిరెడ్డి, గుండ మల్లేష్, మెట్టు మంగేష్, ముప్ప వెంకటరెడ్డి, జి.రామచంద్రగౌడ్, గట్టు వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, తిరుమలరెడ్డి, పోల్చాని వెంకటరెడ్డి, పురోహితులు విష్ణు స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## కంఠమహేశ్వర స్వామి, దుర్గమ్మ దేవాలయాలను దర్శించుకున్న బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
ఆత్మకూరు(ఎం) మోదుబావిగూడెంలో జరుగుతున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి, శ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయ ఉత్సవాలలో పాల్గొని శ్రీ కంఠమహేశ్వర స్వామి, దుర్గమ్మ దేవతా విగ్రహాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య దర్శించుకున్నారు. కంఠ మహేశ్వర స్వామి మాలధారణ భక్తులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులకు మంచి నీళ్ల క్యాన్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, స్థానిక సర్పంచ్ బబ్బూరి మాధవి రమేష్, స్థానిక ఎంపీటీసీ మర్యాల వెంకన్న, నాయకులు బత్తిని ఉప్పలయ్య, బుషిపాక ఉప్పలయ్య, పోతగాని మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, పంజాల నర్సయ్య, లోడి యాదగిరి, ఒట్టేపు శ్రీహరి, బందయ్య, కోల రాములు, బబ్బూరి రాములు, యెలగందుల శ్రీను, గుండెగాని కిరణ్, గద్దం హరీష్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన డాక్టర్ విజయ్‌భార్గవ్

భువనగిరి ప్రభాతవార్త:
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయాన్ని డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ్‌భార్గవ్ శనివారం భువనగిరి కేంద్రంలో ప్రారంభించారు. ప్రారంభోత్సవంతో భాగంగా పట్టణానికి చెందిన పర్వతారోహ కురాలు కుమారి అన్వితరెడ్డి తన తదుపరి పర్వతమును అధిరోహించుటకు గాను జూన్ నెలలో అమెరికాకు వెళ్లనున్నారు. ఈ నేపధ్యంలో భువనగిరి ఐఎంఏ డాక్టర్స్ బృందము అన్వితరెడ్డికి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డాక్టర్ విజయ్‌భార్గవ్ మాట్లాడుతూ.. మన దేశ త్రివర్ణ పతాకాన్ని అమెరికాలోని ఎత్తైన శిఖరాలలో ఒకటైన మౌంట్ అకాంకొగువాపై ఎగురవేసి మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేశాయాలని ఐఎంఏ తరపున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాధాకృష్ణమూర్తి, డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ ఎడ్ల అనిల్‌రెడ్డి, డాక్టర్ రచ్చ సత్యనారాయణ, వివిధ క్లినిక్ డాక్టర్లు పాల్గొన్నారు.



## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:
గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీకు కనబడితే వెంటనే 100కు డయల్ చేయాలని భువనగిరి డిసిబి రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ పెట్రోలింగ్ మొబైల్ పోలీస్ టీములు పర్యవేక్షించాలని తెలిపారు. వేసవి కాలంలో రాత్రి వేళల్లో ఆరుబయట, మేడల మీద పడుకునే వారు తలుపులకు తాళాలు వేసి తమ దగ్గరలో పెట్టుకొని పడుకోవాలని తెలిపారు. అవసరానికి మించిన డబ్బులు గానీ విలువైన వస్తువులు కాని ఇంట్లో పెట్టుకోవరాదని అడ్డగూడూరు ఎస్ఐ జి.ఉదయ్‌కుమార్ తెలిపారు. మీరు సుదూర ప్రాంతాలకు వెళ్ళల్సి వచ్చిన, వివాహాది శుభకార్యాలకు వెళ్ళల్సి వచ్చిన మీ ఇంటి పక్కనే వారికి తప్పకుండా చెప్పడం మర్చిపోవద్దని అన్నారు. గ్రామాలలో బోడ్రాయి పండుగలు, దుర్గమ్మ పండుగలు వంటివి జరిగేటప్పుడు జనాలు జాగ్రత్తగా ఉండాలని గుర్తు తెలియకుండా దొంగతనాలకు పాల్పడే దుండగులు మన మధ్య ఉండి గమనిస్తుంటారని, అప్రమత్తంగా ఉండకపోతే నష్టపోతామని తెలియజేశారు. రోజు వారీగా గ్రామాలలో గల్లీ గల్లీ తిరిగే రకరకాల వస్తువులు అమ్మేవాళ్ళను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వారి వివరాలు నమోదు ఉన్నవో స్థానికులకు దొంగల నుండి మోసపోకుండా ఉండడానికి కొంత మెరుగు ఉండవచ్చని కొందరు అధికారులు, నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ధాన్యం సమస్య పరిష్కరించిన గొంగిడి మహేందర్‌రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని చల్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పేరుకున్న ధాన్యమును డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరిష్కారం చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాదులో గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిసి ధాన్యం కొనుగోలు ఎగుమతి విషయంపై జాప్యం జరుగుతున్న విషయాన్ని తెలుపగా వెంటనే స్పందించినట్లు చెప్పారు. మహేందర్‌రెడ్డిని కలిసిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ గుంటి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్, మహేందర్‌రెడ్డికు ధన్యవాదము తెలిపారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన రఘునాథపురం పద్మశాలీ కులస్తులు

రాజాపేట ప్రభాతవార్త:



హైదరాబాద్‌లో పద్మశాలి ఆత్మగౌరవ భవన శంకుస్థాపన కార్యక్రమంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్‌రావును కలిసి చేనేత, పవర్ లూమ్స్ కార్మికులకు, బీసీలకు ఇచ్చే లక్ష లోన్ పథకంలో చేనేత, కుటీర పరిశ్రమ కింద ఉన్న పవర్ లూమ్స్ వారికి రూ.లక్ష ఇవ్వాలని, చేనేత భీమ ఇన్సూరెన్సను 59 సంవత్సరాలు కాకుండా పనిచేసే ప్రతి ఒక్కరికి వయసుతో నిమిత్తం లేకుండా సవరణ చేయాలని, చేనేత, కుటీర పరిశ్రమలో ఉన్న పవర్ లూమ్స్ కార్మికులకు హైస్ కం వర్క్ షెడ్ కింద రూ.10 లక్షలు ఇవ్వాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## విత్తనాల షాపుల తనిఖీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాలు దుకాణాలను యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దుకాణాలను ఎరువులు, విత్తనాల నిల్వలను, స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారులు శిల్ప, లావణ్య, పావని, స్థానిక ఎస్సై డి.నాగరాజు ఉన్నారు.

## ఎంపీటీసీ నిధి నుండి పైప్ లైన్ పనులు ప్రారంభం


యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మండలంలోని మల్లాపురం గ్రామంలో ఎంపీటీసీ నిధి నుండి కర్రె విజయ వీరయ్య సుమారు మూడు లక్షల నిధులతో పైప్ లైన్ పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీపీ శిలా శ్రీశైలం, జడ్పిటిసి తోటకూరి అనురాధ, గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి ఉపాధి హామీ పనికి డబ్బులు తమ ఖాతాలో జమ అవుతుందా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి ఉమేష్, వార్డు సభ్యులు గల్లేని భాస్కర్, జిన్న బాలరాజు, పాల సంఘం చైర్మన్ ఒగ్గు బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు దుద్దుల రాజు, కర్రె చంద్రశేఖర్, బరిగె మల్లేష్, భుశోల రాము, శిఖ శేఖర్, జహంగీర్, కర్రే లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం డిఐజి రవిశంకర్, డిఐజి జార్ఖండ్ విజయలక్ష్మి, డీఐజి ఏసీబి బీహార్ ప్రేమలత, ఐజి నాగాలాండ్ రూప, డిఐజి ఎస్ఐబి సిమ్లా అమొంగ్ల దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు ఊడేపు రాజు తదితరులు పాల్గొని స్వామివారి ప్రసాదం వారికి అందజేశారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూనే ఐస్‌క్రీమ్ తయారీ నిర్వహిస్తున్నాము

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలో మహీంద్ర ఐస్‌క్రీమ్ తయారీలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం ఐస్‌క్రీమ్ తయారీలో నాణ్యత పాటిస్తున్నామని, గత 10 సంవత్సరాలుగా ఫుడ్ గ్రేడ్‌కు సంబంధించిన అన్నీ లైసెన్స్‌లను కలిగివుండి, యాదగిరిగుట్ట, పరిసర ప్రాంత ప్రజలకు కూడిన స్వచ్ఛమైన ఐస్‌క్రీమ్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని, కావాల్సికొని తమ పై తప్పుడు సమాచారం ఇచ్చి వ్యాపారం దెబ్బ తీసేందుకు కొందరు వ్యక్తులు చేసిన కుట్రగా భావించారు. లైసెన్స్‌లకు సబంధించిన ఎటువంటి లైసెన్స్‌లు డేట్ అయిపోలేదని తెలుసుకోకుండా అధికారులకు తప్పుడు ప్రచారం ఇచ్చారని అన్నారు. మహీంద్ర ఐస్‌క్రీమ్ తయారీలో నాణ్యత క్రమం తప్పకుండా పాటిస్తున్నామని పాపట్ల కృష్ణ మహీంద్ర ఐస్ క్రీమ్ ప్రొప్రైటర్ అన్నారు.

# సామాజిక వర్గాల సంఘటితంతోనే రాజ్యాధికారం

## -బిసి రాష్ట్ర నాయకులు, పద్మశాలి సామాజిక వర్గ రాష్ట్ర నాయకులు ప్రభాకర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

సామాజిక న్యాయం జరగాలంటే బడుగు, బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యం బలంగా ఏర్పడి సంఘటితమైతేనే సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం దక్కుతుందని మెట్‌పల్లిలోని వాసవి గార్డెన్స్‌లో సాంబారి ప్రభాకర్ ఆధ్వర్యంలో జన అధికార సమితి సమక్షంలో సబ్బండుల సమ్మేళన కార్యక్రమంలో వెబినార్‌లో మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి పరికిపండ్ల నరహరి శనివారం తెలిపారు. అనంతరం సాంబారి ప్రభాకర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల సామాజికంగా, ఆర్థికంగా కొంత బలపడినప్పటికి రాజకీయంగా మాత్రం చాలా వెనుకబడి ఉన్నారాని దీనికి కారణం రాజకీయమంటే కేవలం డబ్బు, పరపతి ఉండాలనే భావనతో సమాజంలో నాటుకుపోయిందన్నారు. కానీ రాజకీయమంటే మన హక్కులకు భంగం కలగకుండా మనకు మనమే మన అవసరాలను మనం తీర్చుకోగలుగుతామని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన అధికార సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రమాబాయి అంబేద్కర్‌కు ఘన నివాళులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని సిరిపూర్ గ్రామంలో గోసంగి సంఘం ఆధ్వర్యంలో తల్లి రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు కుటుంబ బాధ్యతలను మోస్తూ కన్నబిడ్డలు పిట్టల్లా రాలిపోతున్న సమాజం కోసం ఆమె చేసిన పోరాటం ఎంతో ఆదర్శమని , ఆచరణీయమని ఆమె త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజనసంఘం నాయకులు ఎర్ర రమేష్, దయ్య రఘువీర్, కరె సోమయ్య, కళ్ళెం పోశెట్టి, సిరిగిరి ఆనంద్, పెంటయ్య, రాసుల పెంటయ్య, కర్రె లక్ష్మణ్, రాసుల గంగచ్చిని, పెంటయ్య, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని ఆర్జీ 1 లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలను స్థానిక ఇల్లందు క్లబ్‌లో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో లేడీస్ క్లబ్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు జూన్ 5న జరిగే ప్రధాన వేడుకల సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ బీనాసింగ్, లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, రోజా, నిర్మల, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన డీజిల్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల డీజిల్ ఆటో యూనియన్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తొలిప్రేమ శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని ఆర్డీఓ ఆదేశాలతో ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్ తహశీల్దార్ కార్యాలయంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బూత్ స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని బూత్ స్థాయి అధికారులు, సూపవర్ వైజర్‌ల వివరాలను రాజకీయ పార్టీల నేతలకు ఇచ్చారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే చేసే తప్పుడు పాటించాలని సూచనలను వివరించారు. ఓటరు జాబితాలో నమోదు లేని వారు 01.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారి పేర్లు ఇవ్వబడిన రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదుకు అర్హులైన వారి పేర్లు వ్రాసుకొని, వారి ఆధార్ కార్డు, ఫొటో, ఎస్ఎస్‌సి మెమోల జిరాక్స్‌లు తీసుకోవాలని, ఓటరు జాబితాలో సరిగా లేని ఫొటోలను ఫారం 8 ద్వారా వెంటనే మార్చాలని, దీనికై బూత్ స్థాయి అధికారులు ఓటరు ప్రస్తుత పాస్ ఫొటో బిఎల్ఓ ఆఫ్ నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బిరుదు గట్టయ్య, డిటి ఉదయ్ కుమార్, సూపర్ వైజర్లు శ్రీధర్, రాజిరెడ్డి, బూత్ స్థాయి అధికారులు శోభ, సత్యవతి, రమాదేవి, సుజాత, శివ తదితరులున్నారు.



# క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

త్రిపురారం,27మే,ప్రభాతవార్త:

క్రీడలు దేహదారుఢ్యంతోపాటు, స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని సర్పంచ్ నామ రాజు అన్నారు.మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో సిపిఎల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంటులు దోహదపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలారుశెట్టి సైదయ్య,మాజీ ఎంపిటిసి నూనె చిన్నాలు, విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి వెంకటనరసయ్య, వెంకటేశ్వర్లు వీరయ్య, వార్డు సభ్యులతో పాటు యూత్ ఆర్గనైజర్లు వెంకట్, అఖిల్, అన్వేష్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



**ఫౌండేషన్ సేవలు అభినందనీయం:**

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు శారీరక బలం కల్పించడం,దాహార్తిని తీర్చేందుకు పండ్లు ,మజ్జిగ ప్యాకెట్లు,మంచినీళ్ల అందించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి,ఆర్గనైజర్లు అశోక్, అజయ్,చిరంజీవి, సతీష్‌లను నిర్వాహకులు అభినందించారు.

## అబ్బాయిలు అమ్మాయిలు సమానమే

తిరుమలగిరి 27 ప్రభాతవార్త



లింగ వివక్షత చూపకుండా అబ్బాయి అమ్మాయిలను సమానంగా పెంచాలని పల్లె దవాఖానా డాక్టర్ సమతరాణి అన్నారు. శనివారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో మార్పు సొసైటీ అధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్, దళిత ఉమెన్స్ కలెక్టివ్ వారి సహకారంతో లింగ వివక్షత బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల మీద అసమానత అత్యాచారాల వ్యవహారాలు రుద్ద రాదని సమాజంలో బాలికల పట్ల చిన్న చూపు తగదని బాలికల హక్కుల కోసం చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులో బాలికలకు పెండ్లీళ్లు చేయవద్దని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బాలికల కమిటీని ఏకగ్రీవంగా వేశారు. ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ బాధ్యులు విప్లవ్‌కుమార్, ఏఎన్ఎం లలిత, మాధవి, పంచాయతీ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు అశ్విని, మంజుల, హేమలత, ఆశా కార్యకర్తలు భద్ర, కలమ్మ, మంజుల, ఉమ, కిశోర బాలికలు మనీష, దివ్య, నవ్య, కళ్యాణి, కావ్య, సోని, ప్రవళిక, సంధ్య, బిందు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తిరుమలగిరి 27 ప్రభాతవార్త



బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బిజెపి మున్సిపాల్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి వల్ల కలిగే లాభాలను ఇంటింటికి తెలియజేయాలని పథకాల ద్వారా లబ్ధిదారులను కలిసి మాట్లాడాలని మహాజన్ సంపర్క్ అభినయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు చిర్రబోయిన హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ జడ్పిటిసి పేరాల పూలమ్మ, జిల్లా కార్యదర్శి మేడబోయిన యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మూల వెంకట్‌రెడ్డి, గిరిజన మోర్చ నాయకులు సంతోష్‌నాయక్, మున్సిపాల్టీ ఉపాధ్యక్షులు మూల వెంకన్న, వంగరి సోయమ్మ, శ్రీకాంత్, అనంతారం బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు చిలకు అశోక్, సుజాత, కొండ సోమయ్య, నిర్మాల మల్లయ్య, వీరన్న, మధు, విష్ణు, సోమిరెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

తిరుమలగిరి 27 ప్రభాతవార్త



పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మున్సిపాల్టీ పరిధిలోని 14,15వ వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్లు పొన్న రాజ్యలక్ష్మి, గిలకత్తుల ప్రియలత రాముగౌడ్, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులలోని మురికి కాలువలు శుభ్రం చేయించి కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సైదులు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలు సామాజిక న్యాయమే కాకుండా భద్రతను కల్పిస్తాయి

**- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి అర్జున్**





**పాలకుర్తి, ప్రభాతవార్త:** చట్టాలు సామాజిక న్యాయమే కాకుండా భద్రతను కల్పిస్తాయని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి అర్జున్ అన్నారు. చట్టాలపైన ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే శనివారం కేశోరాం సిమెంట్ కర్మాగారంలో కార్మిక చట్టాలపైన అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టాలపైన ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని, అవి మన బాధ్యతలను, హక్కులను గుర్తు చేస్తాయని అన్నారు. మన మంచి కోసమే చట్టాలు ఏర్పడ్డాయని తెలిపారు. మనిషి సంఘ జీవి కాబట్టి చట్టాలపైన అవగాహన ఉండాలని, రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఆయుధాలే చట్టాలని ఆయన అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సమాజంలో అన్యాయానికి గురవుతున్నటువంటి అన్ని రంగాల వారికి ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ఒక తెల్లకాగితంపైన తమకు దరఖాస్తు చేసుకుంటే తాము సమస్య పరిష్కారం కోసం స్పందిస్తామని అన్నారు. కేశోరాం సిమెంట్ కర్మాగారంలో కార్మికులకు సరైన విధంగా కార్మిక చట్టాల ప్రకారం అన్ని వసతులు, హక్కులు కల్పిస్తున్నారనేటువంటి విషయం దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. హక్కులతోపాటు బాధ్యతలను కూడా సమానంగా స్వీకరించాలని న్యాయమూర్తి అర్జున్ అన్నారు. హక్కులు, బాధ్యతలు అనేవి నాణెంకు బొమ్మ బొరుసని ఆయన పేర్కొన్నారు. కార్మికులందరూ ఒక పరిశ్రమలో పని చేస్తున్నారంటే వారి వ్యక్తిగత స్వార్థం కోసం కాదని, దేశ అభివృద్ధి కొరకని ఆయన వివరించారు. లేబర్ యాక్ట్ ప్రకారం యాజమాన్యం కార్మికులకు అన్ని హక్కులను, వసతులను కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, పెద్దపల్లి బార్ కౌన్సెల్ మాజీ అధ్యక్షులు ఆర్.సురేష్‌బాబు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్.శ్రీనివాస్, రామగుండం ఇఎస్ఐ బ్రాంచి మేనేజర్ డికె రావు, బసంతనగర్ ఎస్ఐ ఎస్.వెంకటేష్ తదితరులు కార్మికుల హక్కులు, బాధ్యతలను వివరించారు. ఇఎస్ఐ బ్రాంచి మేనేజర్ డికె రావు కార్మికులకు ఇఎస్ఐ కల్పిస్తున్నటువంటి పెన్షన్, ఇతర వసతులపైన క్షుణ్ణంగా వివరించారు. అనంతరం కంపెనీ ప్లాంట్ హెడ్ మందల శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానితులను సన్మానించారు. కంపెనీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సంగం రెడ్డి గోవింద రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ వెంకటేశ్వర్లుతోపాటు కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## టిఎన్జీవిఏ జిల్లా కార్యవర్గ సమావేశం



**జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :** తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ (పశువైద్య టిఎన్జీవిఏ) జిల్లా కార్యవర్గ సమావేశం జగిత్యాల ఏరియా పశువైద్యశాలలో శనివారం జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ గెజిటెడ్ స్టేటస్ సాధించుటకు ప్రతిపాదించడం జరిగింది. జిల్లా పరిధిలో పనిచేస్తున్నటువంటి వెటర్నరీ అసిస్టెంట్లకు లైవ్‌స్టాక్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని తీర్మానించినది మందుల పంపిణీ కార్యక్రమంలో త్రాగునీరు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానించి కోరనైనది. ఇతర ఏ సమస్యలు ఉన్నచో సభ్యులందరికీ ఏకదాటిగా జిల్లా పశువైద్యాధికారికి డివిఎహెచ్‌ఓ విన్నపించుటకు తీర్మానించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర సంఘ నాయకులు ఆనంద్ రాజకుమార్, జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి, కోశాధికారి గణేష్, ఇతర సంఘ సభ్యులు గంగాధర్, వెంకట రమణ, సంతోష్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందాలి

**- రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఆటల పోటీలు**

**- క్రీడలలో గెలుపు,ఓటములు సహజం**

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో జగిత్యాల జిల్లా జట్లు విజయం సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఛీఫ్ మినిస్టర్-2023 జగిత్యాల జిల్లాలో గత మూడు రోజులుగా జరిగిన వివిధ క్రీడా అంశాలలో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన 160 మంది క్రీడాకారులను మంత్రి కొప్పుల ఈశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. గత మూడు రోజుల్లో జగిత్యాల పట్టణంలో స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన క్రీడా పోటీలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనేందుకు 5 బస్సులలో 160 మంది వివిధ క్రీడా అంశాలలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు పంపించడం జరిగింది. ఆదివారం నుండి రాష్ట్రస్థాయి పోటీలు హైదరాబాద్‌లోని వివిధ క్రీడా మైదానాలలో వివిధ క్రీడాకారులతో పోటీలు జరుగనున్నాయి. ఇందులో జగిత్యాల జిల్లాకు చెందిన క్రీడాకారులు వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులతో వివిధ అంశాలలో నిలిచిన జట్టుకు ఒక లక్ష రూపాయలు, వ్యక్తిగత అంశాలలో విజేతలుగా నిలిచిన వారికి రూ.25 వేల రూపాయలు, బహుమతిగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ క్రీడలలో జగిత్యాల జట్టు మంచి ప్రతిభ కనబరిచి జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, మంద మకరంద్, జిల్లా ఎస్పీ భాస్కర్, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, క్రీడాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పద్మశాలి ఆత్మగౌరవ భవనం భూమి పూజలో పాల్గొన్న జడ్పీటిసి బొద్దుల



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్ కోకాపేటలో పద్మశాలి ఆత్మగౌరవ భవనం భూమి పూజ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ పాల్గొన్నారు. భూమి పూజ చేసిన ముఖ్య అతిథులు మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ రమణలను ఈ సందర్భంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కోకాపేటలో సుమారు 150 కోట్ల విలువైన రెండున్నర ఎకరాల స్థలంలో ఐదు కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి ఆత్మగౌరవ భవనం నిర్మానానికి నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్, పవర్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గుడూర్ ప్రవీఆణ్, అఖిల భారత పద్మ శాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి, సంఘం నాయకులు ఐల రమేష్, సాయిరి మహేందర్, చీకట్ల మొండయ్య, వలస నీలయ్య, ఆడేపు సుధాకర్, బత్తుల రమేష్, కోమటిపల్లి సదానందం, గుండ మురళీ, చిప్ప భాస్కర్, దేవసాని లక్ష్మిపతి, మెరుగు రమేష్, చిపన్ప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఉత్తమ గృహ నిర్వాహణ క్వార్టర్లను తనిఖీ చేసిన జీఎం కమిటీ



**రామగిరి-ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా ఉత్తమ పర్యావరణ అనుకూలంగ ఉన్న క్వార్టర్లను ఎంపిక చేసి బహుమతి ప్రధానం ఇవ్వడం జరుగుతుందని జీఎం కమిటీ తెలిపారు. ఎస్ఓటుజీఎం రఘుపతి ఆద్వర్యంలో శనివారం రోజున ఈ సెలక్షన్ కమిటీ సెంటినరి కాలనీలోని క్వార్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఎస్‌టీటు, టీటు, సీటు క్వార్టర్ల లో ఎనిమిది క్వార్టర్లు నమోదు కాగా కమిటీ పచ్చదనం, విధ్యుత్, నీటి పొదుపు గృహ నిర్వాహణ మొదలయిన అంశాలను పరిశీలించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అధికారుల క్వార్టర్ల నండి కొన్ని క్వార్టర్లను కూడా కమిటీ పరిశీలించిందన్నారు. ఈ సందర్భంగా 5వ తేదీన జరిగే సింగరేణి సంబరాలలో భహుమతులు ఇచ్చేందుకు కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మరాజు ఎస్ఇ సివిల్, మారుతి డివైపియం, కమిటీ సభ్యులు రామారావు, రమేష్, అల్లం తిరుపతి పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ యు-13 పోటీలకు బ్లూబెల్ విద్యార్థి ఎంపిక



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలకు చెందిన విద్యార్థిని సహలత్ సన ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నిర్వహించిన పోటీలో పాల్గొంది. శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ యు-13 విభాగంలో ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్‌రెడ్డి, సహాలత్ సనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఇలాంటి పతకాలు మరెన్నో అందుకుని లక్ష్యం చేరాలని ఆశీర్వదించారు. సహాలత్ సనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పీఈటీలు అభినందించారు.